మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 201 | 27 సోమవారం, జూలై 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## హిమాచల్ ప్రదేశ్‌లో ప్రాథమిక ఉపాధ్యాయుల నిరవధిక నిరాహారదీక్ష



:నేషనలిస్ట్ వాయిస్,-హైదరాబాద్:

హిమాచల్ ప్రదేశ్‌లో వేలాది మంది ప్రాథమిక ఉపాధ్యాయులు ఆదివారం సిమ్లాలోని చారిత్రాత్మక చౌరా మైదానంలో నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 15 రోజుల పాదయాత్రను ముగించి, నేడు సిమ్లా చేరుకున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న 'స్కూల్ కాంప్లెక్స్ సిస్టమ్'ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్ నెరవేరేంతవరకు నిరాహార దీక్ష చేపడతామని స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయుల సమాఖ్య (హెచ్‌పిపిటిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో ప్రస్తుత, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులతో పాటు మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది, బహుళ విధుల కార్మికులు, ఇతర విద్యా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. పాంగి, డోగ్రా క్వార్ వంటి మారుమూల గిరిజన ప్రాంతాల ఉపాధ్యాయులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో అమలు చేసిన 'స్కూల్ కాంప్లెక్స్ సిస్టమ్'ను వెంటనే రద్దు చేయాలని హెచ్‌పిపిటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. మిగతా 2లో

## ఐపీఎల్ స్టార్లు బెంచ్‌మీదే.. టీ20ల్లో అరంగేట్రం ఇంకెప్పుడో..!



జింబాబ్వే పర్యటనకు ఎంపికైన భారత కుర్రాళ్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్ హర్ష్ దూబే లకు తుది జట్టులో చోటే దక్కలేదు. వరసగా రెండు విజయాలతో సిరీస్ సొంత మైంన దున కనీసం ఆఖరిదైన మూడో మ్యాచ్‌లోనైనా తమకు అవకాశం వస్తుందని ఎదురుచూసిన వీరికి నిరాశే మిగిలింది. మిగతా 2లో

## చెర్వుగట్టులో భారీ అగ్నిప్రమాదం

:నేషనలిస్ట్ వాయిస్, హైదరాబాద్ :

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామివారి ఆలయ గుట్ట కింద ఉన్న ఓ దుకాణంలో చెలరేగిన మంటలు క్షణాల్లోనే భారీగా ఎగసిపడ్డాయి. పక్కనే ఉన్న17 దుకాణాలు, 15 తోపుడు బండ్లను బూడిద చేశాయి. మంటల ధాటికి దుకాణాల్లో ఉన్న రెండు గ్యాస్ సిలిండర్లు బాంబుల్లా పేలడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోయింది. అగ్నికీలలు పక్కనే ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి సైతం విస్తరించాయి. దీంతో అందులో ఉన్న కీలక ఫైళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక యంత్రాంగం రంగంలోకి దిగింది. మూడు



ఫైర్ ఇంజిన్లతో సిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ దుర్ఘటనలో దాదాపు రూ. 2.5 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని సర్పంచ్ వెల్లడించారు. ప్రమాదం అర్ధరాత్రి జరగడం, దుకాణాల్లో వ్యాపారులు ఎవరూ పడుకోకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.

# జయహో..జెన్‌జీ

కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
యువోద్యమంతో దిగొచ్చిన మోడీ సర్కార్..దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేకపవనాలు
కేంద్ర మంత్రులతో సీజేపీ నేతల చర్చలు సఫలం..డిమాండ్ల పరిష్కారానికి అంగీకారం
ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటన..విద్యార్థుల పోరాటస్ఫూర్తిని కొనియాడిన ప్రతిపక్షాలు..ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అదనపు బాధ్యతలు



రాజ్యహింస మీద 'విద్యార్థి' విజయం సాధించాడు. ఆ విజయం కోసం తన ఒళ్లు హూనం చేసుకున్నాడు. పరిస్థితులు చేతులు దాటి సమస్య విశ్వవ్యాప్తమవుతున్నదని భయపడిన మోడీ సర్కార్ 'జెన్ జీ' పోరాటానికి తలవంచక తప్పలేదు. 'నీట్' సహా పలు పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీలకు బాధ్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదు. నిముషాల వ్యవధిలోనే ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆమోదించారు. మిగతా 2లో



## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.. అవినీతి రాజకీయాలే కారణం.. సిద్ధరామయ్య ప్రకటన

కర్ణాటక మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ లీడర్ సిద్ధరామయ్య కీలక ప్రకటన చేశారు. 2028లో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని ప్రకటించారు. మిగతా 2లో




## హెచ్-1బీ వీసాను మూడేండ్లు నిలిపివేయండి

బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనెటర్ ట్రంప్ సర్కారుకు షాక్
హెచ్-1బీ వీసా రుసుము రద్దుపై స్టేకు అప్పీల్స్ కోర్టు నిరాకరణ

వాషింగ్టన్ :నేషనలిస్ట్ వాయిస్,

హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని కోరుతూ రిపబ్లికన్ సెనెటర్ టిమ్ షీహీ చట్టసభలో బిల్లును ప్రవేశపెట్టారు. ప్రతి హెచ్-1బీ వీసా పిటిషన్‌పై విధించే లక్ష డాలర్ల రుసుమును తిరిగి ప్రవేశపెట్టాలని కూడా అందులో కోరారు. గతంలో ట్రంప్ ప్రభుత్వం విధించిన ఈ రుసుమును ఫెడరల్ కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాల్లో రాబోయే మూడు రోజులపాటు వర్షాలు

:నేషనలిస్ట్ వాయిస్, హైదరాబాద్ :

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక అల్లాడిన తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం మారింది. నైరుతి రుతుపవనాల కదిలికలతో ఏపీ, తెలంగాణలో మేఘావృతమై మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే మూడు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు, పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లో రుతుపవనాలు నిలకడగా కొనసాగుతూ, దక్షిణ కోస్తాలో చల్లటి గాలులు వీస్తున్నాయి. రాయలసీమలో మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల పిడుగుల ప్రమాదంపై అధికారులు అప్రమత్తం చేశారు. తెలంగాణలో రుతుపవన ద్రోణి కొనసాగుతోంది.

## వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

:నేషనలిస్ట్ వాయిస్,-హైదరాబాద్:



కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపుతాం
లోక్‌సభలో జెన్ జీ ఒక శాతం కంటే తక్కువే రాహుల్ మంత్రివర్గంలో వారికే విద్యా శాఖ
జెన్ జీ పోరాటం ఆగొద్దు.. ముందుకెళ్లాలి : ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పిలుపు
విద్యార్థులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



# 21 ఏండ్లకే యువత ఎంపీలు, ఎమ్మెల్యేలవ్వాలి

:నేషనలిస్ట్ వాయిస్, హైదరాబాద్

దేశంలోని యువతకు రాజీవ్‌గాంధీ 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు వయో పరిమితిని 21 ఏండ్లుగా నిర్ణయించారు. కానీ లోక్‌సభకు (25 ఏండ్లు, రాజ్యసభకు 30 ఏండ్లు దాటితేగానీ ఎన్నిక కావడం లేదు. చట్టసభల్లో జెన్ జీ గ్రూపు వాళ్లు (ఒక్క శాతం కూడా లేరు. జర్మనీ, యూకే లాంటి దేశాల్లో 18 ఏండ్లకే ఎంపీలు, ప్రధానమంత్రులయ్యే అవకాశముంది. అలా మన దగ్గర ఎందుకు కావొద్దు. చట్టసభల్లో పోటీచేసే వయస్సును 21 ఏండ్లకు కుదిస్తూ ఆగస్టు మొదటి వారంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానించి కేంద్రానికి పంపుతాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. నీట్ ప్రశ్నా పత్రాల లీక్ కారణంగా ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీఛార్జీకి నిరసనగా శనివారం టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి వేలాదిగా యువత తరలొచ్చింది. జెన్‌జీనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయంతోనే నూనుగు మీసాల యువకులు, సోదరీమణులు ఓటు హక్కు పొందగలిగారని చెప్పారు. పీవీనరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల్లో మేయర్లు, జడ్పీ చైర్మెన్ల వంటి పోస్టులకు ఎన్నికయ్యే వయస్సును 25 నుంచి 21 ఏండ్లకే తగ్గించారని ఆయన గుర్తు చేశారు. మిగతా 2లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమ విజయం

-ఎన్టీఏను రద్దు చేయాలి-వామపక్షవిద్యార్థి సంఘాల డిమాండ్
అంబేద్కర్ విగ్రహం వద్దవిజయోత్సవ సభ

:నేషనలిస్ట్ వాయిస్, హైదరాబాద్



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఐక్యంగా సాగించిన ఉద్యమ విజయానికి నిదర్శనమని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు అన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి, యువతకు జేజేలు ప్రకటించారు. పరీక్షల నిర్వహణలో విఫలమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రద్దయ్యేదాకా పోరాటాలను కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రజనీకాంత్, టి నాగరాజు, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి మహేష్, పొడపంగి నాగరాజు, ఏఐడీఎస్‌వో కేంద్ర సంయుక్త కార్యదర్శి హరీశ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నితీశ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకనంలో జరిగిన వైఫల్యాలు, సీయూఈటీ పరీక్షల నిర్వహణలో ఎన్టీఏ చేసిన తప్పిదాలు, విద్యా కేంద్రీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్బంధంతో అణచివేయాలని ప్రయత్నించిందని విమర్శించారు. ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ సందర్భంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు, యువకులపై లాఠీచార్జీ, బాష్పవాయువు ప్రయోగాలు చేసిందనీ, పోలీసులు దాడులు చేసి దమనకాండకు పాల్పడ్డారని అన్నారు. మిగతా 2లో

# ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్. మాధవ్ పోలవరం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

## - కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు )





**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ ఈనెల 28 మంగళవారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, మునుపెన్నడూ లేని విధంగా భారీ ఎత్తున విజయవంతం చేయాలని గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి,బిజెపి దేవీపట్నం మండలం ఇంచార్జ్ కారం సీతారామన్న దొర (దొర బాబు ) పార్టీ శ్రేణులకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో దేవీపట్నం మండల బిజెపి అధ్యక్షుడు కారం రామన్న దొర అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి, దేవీపట్నం మండల ఇన్చార్జి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు ) మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర అధ్యక్షుడు పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ప్రజలతో, పార్టీ ముఖ్య నేతలతో సుదీర్ఘంగా చర్చించనున్నారు., అనంతరం బిజెపి పోలవరం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని సీతారామన్న దొర తెలిపారు కేంద్రంలో నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న నిధులు, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ పర్యటన ఒక మైలురాయిగా నిలవనుందని, కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ పర్యటనను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అయినాల వెంకటేశ్వరరావు, బిజెపి జనతా వారధి జిల్లా కన్వీనర్ కుండ్ల కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పడమట లక్ష్మణరావు, బిజెపి యువ మోర్చ జిల్లా నాయకులు కుండ్ల సాయిరాం రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చిట్టిబాబు, బిజెపి జిల్లా మీడియా సెల్ కన్వీనర్ బొంతు చక్రి, జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ వంగూరి చక్రవర్తి మూర్ల రమేష్, వల్ల రాంరెడ్డి, రావిపాటి గోవింద రావు, మూర్రం వెంకటలక్ష్మి, మండల ఎస్టి మోర్చా నాయకులు యలగడ నాగేశ్వరావు, తుర్రం బాబురావు, మడి అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# 21 ఏండ్లకే యువత ఎంపీలు, ఎమ్మెల్యేలవ్వాలి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రధానమంత్రులు తీసుకున్న నిర్ణయంతోనే యువత 18 ఏండ్లకే ఓటు వేయగలుగుతున్నారనీ, 21 ఏండ్లకే స్థానిక సంస్థల్లో పదవులు సాధించగలుగుతున్నారని తెలిపారు. 21 ఏండ్లకే ఒక సోదరీమణి తిరువనంతపురం మేయర్‌గా ఎన్నికకావడానికి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అవకాశమే కారణమన్నారు. లోక్‌సభలో 543 మంది ఎంపీలుంటే 30 శాతంగా ఉన్న జెన్‌జీకి ఒక్క శాతం లోపే ప్రాతినిధ్యం ఉందన్నారు. వారి సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభల్లోనూ వారి ప్రాతినిధ్యం పెరగాలని ఆకాంక్షించారు. దేశంలో అత్యున్నతమైన సివిల్ సర్వీసుకు 21 ఏండ్లకే ఎంపికయ్యే అవకాశం ఉందని చెబుతూ21 ఏండ్లకే శ్రీలక్ష్మి, 22 ఏండ్లకే మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన అనన్య ఐఏఎస్‌లుగా, 22 ఏండ్లకే ప్రస్తుత డీజీపీ సి.వి.ఆనంద్ ఐపీఎస్‌గా ఎంపికైన విషయాన్ని గుర్తు చేశారు. జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ కు ప్రదర్శనగా వెళ్లడం కాదుడ రోడ్లపై నుంచి నేరుగా పార్లమెంట్‌లోకి వెళ్లేలా యువత ఉండాలన్నారు. 21 ఏండ్లకే లోక్‌సభకు పోటీ చేసే అవకాశముంటే సభలోనే జెన్ జీ గళాన్ని వినిపించే అవకాశముంటుందన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రభుత్వంలో విద్యా శాఖ జెన్ జీ నేతకు ఇస్తామనీ, దీనిపై రాహుల్ గాంధీని, ఇండియా కూటమి నేతలను ఒప్పిస్తానని హామీనిచ్చారు. విద్యా, ఐటీ వంటి కీలకమైన శాఖలను 60, 70, 90 ఏండ్లవారికి కాకుండా 21 ఏండ్ల వారికే ఇవ్వాలనీ, తమకేం కావాలో వారికే తెలుసని అన్నారు. జెన్ జీ పోరాట పటిమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రశంసించారు. వారు సాధించిన విజయాలను కాంగ్రెస్ పార్టీ ఖాతాలో రాసుకునే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. లాఠీలు, తూటాలకు తలవంచకుండా పోరాడి 56 అడుగుల ఛాతీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెడలు వంచి ధర్మేంద్ర ప్రధాన్‌తో వారు రాజీనామా చేయించాగలిగారని కొనియాడారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పోరాటం ముగిసిపోలేదన్నారు. పరీక్ష పేపర్ల లీక్‌తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులపై బనాయించిన కేసులను సోమవారం లోపు ఎత్తేయకపోతే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ఖర్గేల నాయకత్వంలో కాంగ్రెస్ పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, వల్లాల నవీన్ యాదవ్, శ్రీగణేష్, మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# మునుగోడు రైతుల సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే

**మునుగోడు అభివృద్ధికి ఆమడ దూరం**

**తుంగతుర్తి,నకిరేకల్ నియోజకవర్గాలలో తిరుగుతున్న రాజగోపాల్ రెడ్డి...**

**రైతుల నీటి వాటాను సరిగా అమలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం జూలై 26**



మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నల్గొండ జిల్లా చండూరు లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తమ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వల్ల నియోజకవర్గం ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. డిండి నీటి పంపకాల్లో మునుగోడుకు రావాల్సిన నీటిని 440 అడుగుల వద్ద రెగ్యులేటర్ పెట్టి 436 అడుగుల వద్ద మోటర్లు బిగించి మహబూబ్‌నగర్‌కు నీటిని తీసుకుపోతున్నాని, ఇంకా బహిరంగంగా నియోజకవర్గాన్ని ఎడారి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను చూస్తూ కూర్చోవడం తప్ప ఏం చేస్తున్నావని రాజగోపాల్ రెడ్డిని ప్రశ్నించారు. మునుగోడు రైతుల నీటి వాటాను సరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నారని, దీనివల్ల మునుగోడు భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న లక్ష్యం ఉన్నప్పటికీ అమలు నెమ్మదిగా సాగుతోందని ఆయన ఆరోపించారు. ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వద్దని సీఎం రేవంత్ రెడ్డికి మహబూబ్‌నగర్ కు చెందిన ఎమ్మెల్యేలు లేఖ ఇచ్చి ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కానీ ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దీనిని అడ్డుకోవాల్సింది పోయి ఎక్కడెక్కడో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. మీ ఉత్త మాటలు కట్టిపెట్టి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి డిండి ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత ఉనికి కోసం ఆరాటపడుతున్నాడే తప్ప మునుగోడుకు సాగు, తాగు నీటిని తీసుకురావాలనే ఆలోచన ఆయనకు కొంచెం కూడా విమర్శించారు. ఇక్కడ ఉన్న నిజమైన కార్యకర్తలను పట్టించుకోకుండా నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గం వెళ్లి నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను ఈ నియోజకవర్గాలలో పట్టించుకోవడంలేదని అరుస్తున్నాడని మండిపడ్డారు.ముందు నీ ఇల్లు సక్కపెట్టుకొని ఇతరులను అనాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, అనిల్ రావు,బొడ్డు సతీష్ గౌడ్, పెద్దగాని వెంకన్న, తేలుకుంట్ల చంద్రశేఖర్, సామ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమ విజయం

ఈ నిర్బంధాలను ఏమాత్రం లెక్కచేయకుండా ధైర్యంగా ఎదుర్కొని, రక్తాన్ని చిందించి ఉద్యమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, యువకులు పోరాటాన్ని కొనసాగించారని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోనే పోరాటం ముగియలేదని అన్నారు. దేశంలో విద్యా వ్యవస్థను కాపాడేందుకు విద్యా కేంద్రీకరణ, కాషాయీకరణ విధానాలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు, ఎన్టీఏను రద్దు చేసే వరకు, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020)ని ఉపసంహరించుకునే వరకు ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని వారు పిలుపునిచ్చారు. మెడికల్ సీట్ల భర్తీ కోసం నీట్ వంటి కేంద్రీకృత ప్రవేశ పరీక్షలను రద్దు చేసి, రాష్ట్రాలే ఆయా పరిస్థితులకు అనుగుణంగా ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యను సమాఖ్య స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రాల హక్కుగా పరిరక్షించేందుకు రానున్న రోజుల్లో మరింత విస్తృతమైన ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు ఎం రమ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా, జూనుగరి రమేష్, హైదరాబాద్ జిల్లా నాయకులు నాగేంద్ర, శ్రీరాం, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జావేద్, పీడీఎస్‌యూ నాయకులు లోకేశ్,హన్మంతు, మహేందర్, అంజి, గణేష్, అశోక్‌కుమార్, చందు, ఏఐడీఎస్ఓ నాయకులు కళ్యాణ్‌కుమార్, నాగరాజు, ప్రణవ, సిద్ధార్థ, నిఖిత, కావ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు గడ్డం గౌతం, తిరుపతి, అజయ్, ఝాన్సీ, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.. అవినీతి రాజకీయాలే కారణం.. సిద్ధరామయ్య ప్రకటన

మాండ్య జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ రంగం అవినీతిమయంగా మారింది. అందువల్లే నేను 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నా. అయినప్పటికీ నేను రాజకీయాల్లోనే కొనసాగుతాను. ప్రజా జీవితంలో ప్రజల కోసం పని చేస్తా. ప్రజల ఇబ్బందులపై నా గళం విప్పుతా. ప్రజల సంతోషం కోసం పనిచేస్తా. నా వరుణ నియోజకవర్గ ప్రజలు నన్ను మళ్లీ పోటీ చేయమని అడుగుతున్నారు. కానీ, మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నా అంటూ సిద్ధరామయ్య ప్రకటించారు. ఇదే అంశంపై తన సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు. ప్రస్తుతం ఆయన వయసు 79. ఇంతకాలం కాంగ్రెస్ తరఫున సీఎంగా కొనసాగిన సిద్ధరామయ్య ఇటీవలే తన పదవికి రాజీనామా చేశారు.

# హెచ్-1బీ వీసాను మూడేండ్లు నిలిపివేయండి

అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికుల నియామకం కోసం అమెరికా కంపెనీలు ఈ వీసా కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటారు. తాజా ప్రతిపాదన ఈ కార్యక్రమంలో భారీ మార్పులను కోరుతోంది. అమెరికా కార్మికుల హక్కులను సులభంగా ఉల్లంఘిస్తున్న ఈ వీసాలను జారీ చేయకూడదని సెనెటర్ టిమ్ షీహీ చెప్పారు. హెచ్-1బీ వీసా కార్యక్రమం ప్రత్యేకమైన, భర్తీ చేయడం కష్టమైన ఉద్యోగాలలో కార్మికుల కొరతను తీర్చడానికి ఉద్దేశించిందని, అంతేకానీ అర్హత కలిగిన, కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో చౌకగా విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి ఉపయోగపడేది కాదని టిమ్ అన్నారు. తాను ప్రతిపాదించిన బిల్లు ఉద్యోగుల రక్షణ చర్యలను బలోపేతం చేస్తుందని, జాతీయ భద్రతా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశీయ కార్మికులకు మేలు చేస్తుందని తెలిపారు. అమెరికా ఉద్యోగులకు ఎదురయ్యే ముప్పును నివారించడంలో తాను ప్రతిపాదించిన బిల్లు కీలకమైన, ముందు చూపుతో కూడిన చర్య అనిటిమ్ షీహీ చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# హిమాచల్ ప్రదేశ్‌లో ప్రాథమిక ఉపాధ్యాయుల నిరవధిక నిరాహారదీక్ష

ఈ విధానంలో పలు ప్రాథమిక, మాధ్యమిక, సీనియర్ సెకండరీ పాఠశాలలను ఒకే పరిపాలనా అధికారి ఆధ్వర్యంలోకి తీసుకువచ్చారని, దీంతో ప్రాథమిక పాఠశాలల స్వయం ప్రతిపత్తి దెబ్బతిందని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే ఉపాధ్యాయుల నియామకాలు, బోధన వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడిందని హెచ్‌పిపిటిఎఫ్ మండిపడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'ప్రాథమిక విద్యను కాపాడండి' పాదయాత్ర షిమ్లాలో విజయవంతంగా ముగిసిందని హెచ్‌పిపిటిఎఫ్ అధ్యక్షుడు రమేష్ శర్మ పేర్కొన్నారు. కొత్త వ్యవస్థ కారణంగా గతంలో ఒక్కో పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండగా, ఇప్పుడు 15 నుంచి 20 పాఠశాలలను ఒకే ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. దీని ప్రభావంతో జేబీటీ, నర్సరీ ఉపాధ్యాయులతో పాటు ఇతర సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 200 ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయుల కొరతతో నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు. సిమ్లాలోని పాఠశాల విద్యా డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆదివారం నుంచి ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు నిరవధిక రిలే నిరాహార దీక్ష ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం తమ న్యాయబద్ధమైన డిమాండ్లను అంగీకరించి స్కూల్ కాంప్లెక్స్ వ్యవస్థను ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని రమేష్ శర్మ స్పష్టం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలతో ఉద్యమాన్ని విరమించినప్పటికీ, అవి అమలు కాలేదని ఆరోపించారు. విద్యార్థుల చదువులకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో వేసవి సెలవుల సమయంలోనే ఈ ఆందోళన చేపట్టామని, ప్రాథమిక విద్యను కాపాడటం తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఆదివారం నిర్వహించిన నిరసనలో 15 వేల మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు. అలాగే 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఉద్యమ స్థలానికి వచ్చి స్కూల్ కాంప్లెక్స్ సిస్టమ్ ఉపసంహరణను ప్రకటించాలని మండి జిల్లాలోని కర్సోగ్‌కు చెందిన విభిన్న ప్రతిభావంతుడైన ప్రాథమిక ఉపాధ్యాయుడు ప్రకాశ్ పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం సుమారు 20 వేల మంది ప్రాథమిక ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, సుమారు 40 వేల మంది పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు సహా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర ఉద్యోగులు కూడా ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నారని హెచ్‌పిపిటిఎఫ్ పేర్కొంది. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

# జయహో..జెన్‌జీ

**నేషనలిస్ట్ వాయిస్,న్యూఢిల్లీ బ్యూరో**

నీట్ ప్రశ్నాపత్రం లీక్, సీబీఎస్ఇ అవకతవకలకు జవాబుదారీతనం వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 36 రోజులుగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ ) ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి, యువత చేసిన ఉద్యమం విజయం సాధించింది. ఎట్టకేలకు కేంద్ర మంత్రి రాజీనామాతో పాటు సీజేపీ ప్రతిపాదించిన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడంతో విద్యార్థి, యువత విజయ యాత్ర చేపట్టారు. జంతర్ మంతర్‌లో సంబరాలు మిన్నంటాయి. ఐక్య పోరాట నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. తమకు ఎదురే లేదనుకున్న అధికారపార్టీ నాయకులుడ విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమానికి తలొగ్గక తప్పలేదు. ఉగ్రవాదులకు సీజేపీ బీ టీం, సంఘ విద్రోహశక్తులంటూ విమర్శలు చేసిన నేతలే, ఉద్యమిస్తోన్న విద్యార్థులు, యువతే నిజమైన దేశభక్తులంటూ పరోక్షంగా అంగీకరించాల్సి వచ్చింది. ఇదొక చారిత్రాత్మక, ప్రజాస్వామ్య విజయమంటూ విద్యార్థి, యువజన సంఘాల నేతలు పేర్కొన్నారు. ఈ విజయం భవిష్యత్తుకు స్ఫూర్తి, విద్యార్థులలు, యువత సమిష్టి విజయమని ప్రతిపక్ష నేతలు అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు ఇతర డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తూ హామీ ఇవ్వడంతో ఆందోళనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉన్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, దేశంలోని విద్యార్థి, యువజనులు ఉద్యమించడంతో రాజీనామా చేశారు. సీజేపీ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, తదితర విద్యార్థి సంఘాల నాయకత్వంలో జంతర్ మంతర్ వద్ద ప్రారంభమై, ఆ తరువాత దేశవ్యాప్తంగా విస్తరించిన ఉద్యమం, బీజేపీ రాజకీయ రక్షణ వలయాన్ని బద్దలు కొట్టి, కేంద్ర మంత్రి ప్రధాన్ చేత రాజీనామా చేయించింది. ఈనెల 20న సీజేపీ నిర్వహించిన పార్లమెంటరీ మార్చ్ తర్వాత కూడా ప్రధానమంత్రి మోడీ, కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామాను నివారించడానికి అన్ని ఎత్తుగడలూ వేసి విఫలమయ్యారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష కూడా ప్రభుత్వ వ్యతిరేక అలలను సృష్టించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయడానికి, పరీక్షల్లో మోసానికి పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించడానికి ఒక బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ, ఎన్‌టిఎలో కీలక అధికారులను తొలగించినప్పటికీ, విద్యార్థులు ప్రధాన్ రాజీనామాకే కట్టుబడి ఉన్నారు. పోలీసుల అణచివేతను వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఒక కొత్త పోరాట గాథను లిఖించారు. “ఇది మొదటి విజయం. మనం ఇక్కడితో ఆగిపోము. ఇది కేవలం ఆరంభం మాత్రమే. గత 36 రోజులుగా ఇక్కడ కూర్చుని ఉన్న విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలందరికీ నేను వందనం చేస్తున్నాను” అని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు.

# ఐపీఎల్ స్టార్లు బెంచ్‌మీదే.. టీ20ల్లో అరంగేట్రం ఇంకెప్పుడో..!

ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరఫున మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన ప్రభ్‌సిమ్రన్, సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ దళంలో కీలకమైన దూబేను అంతదూరం తీసుకెళ్లి.. బెంచ్‌కే పరిమితం చేసింది యాజమాన్యం. దాంతో, టీ20ల్లో ఈ ఇద్దరి అరంగేట్రం ఇంకెప్పుడు? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఐపీఎల్‌లో నిలకడగా రాణించి సెలెక్టర్ల దృష్టిలో పడిన ప్రభ్‌సిమ్రన్ సింగ్, హర్ష్ దూబేలు.. మైదానంలోకి మాత్రం దిగలేకపోయారు. ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్ అనంతరం స్క్వాడ్‌లోకి వచ్చిన ఈ ఇద్దరూ జింబాబ్వే పర్యటనలో తమకు అవకాశం వస్తుందని అనుకున్నారు. కానీ, పేసర్లు అశోక్ శర్మ(రాంప్త్రశీని రాష్ట్రుతీమ్రు), యశ్ ఠాకూర్ (ఖంప్త్ర ఎష్ట్రుఎబతీ)లకు మాత్రమే తుది జట్టులో చోటు దక్కగా. దూబే, ప్రభ్‌సిమ్రన్‌లకు మాత్రం నిరాశ తప్పలేదు.

# కరీంనగర్‌లో ఘనంగా పోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ బోనాలు

## - ఆదర్శనగర్ మైసమ్మ బోనాల్లో పాల్గొన్న వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్: నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ పట్టణంలో ఈరోజు లిపోచమ్మ, మైసమ్మ, పెద్దమ్మ బోనాలు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.ఆదర్శనగర్ శివాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదర్శనగర్ మైసమ్మ బోనాల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి అంజన్ కుమార్తో పాటు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మెతుకు కనకయ్య ఓం మల్లయ్య భూమి రెడ్డిగందె లక్ష్మీనారాయణ, జగ్గారెడ్డి, ఓ మల్లయ్య, జల్లి సత్యనారాయణ, మనోహర్, విట్టల్ రెడ్డి, ఇప్పినేని శ్రీనివాస్, కోటి రమణ, గోపి, శ్రీను, శ్రీధర్, వంశీలి తదితరులు పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, నగర ప్రజలకు సుఖ సంతోషాలు, వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించారు.



# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం... 2వ, 21వ డివిజన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల పనులకు మేయర్ శంకుస్థాపన

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నగర పాలక సంస్థ లక్ష్యమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ 2వ డివిజన్ చంద్రపూరి కాలనీ తిలక్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ హోదాలో మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.అనంతరం లి21వ డివిజన్ శ్రీరాంనగర్ కాలనీ లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకులి మేయర్ శంకుస్థాపన చేసి, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను ప్రాధాన్య క్రమంలో కల్పిస్తూ నగరాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, 26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.



# తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజిసిజిఏ)

## ఖమ్మం జిల్లా సురేందర్ రెడ్డి ప్యానెల్ ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**

ఖమ్మం, తెలంగాణ గవర్నమెంట్ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ (టీజి సి జి టీ ఎ) ఖమ్మం జిల్లా ఎన్నికలు స్థానిక ఎస్ ఆర్ & బిజిఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించారు, ఎన్నికలలో డా కే సురేందర్ రెడ్డి ప్యానెల్ తరుపున అధ్యక్షులు డా. పి విజయ్ కుమార్, కార్యదర్శి సూరంపల్లి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కోశాధికారి డా. ఎస్ శ్యామలాదేవి, ఉపాధ్యక్షులుగా డా. కుక్కల కార్తీక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు డా. ఎన్ మాధవరావు హాజరైనారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్ గోపి మాట్లాడుతూ డా. కే సురేందర్ రెడ్డి గారి నాయకత్వంలో కళాశాల అధ్యాపకుల సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రభుత్వ సహకారంతో జీవో నెంబర్ 21 ద్వారా జూనియర్ కళాశాల సర్వీస్ ను పరిగణలోకి తీసుకొని కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కి లబ్ధి పొందేలా సురేందర్ రెడ్డి కృషి చేశారని, క్యాడర్ కు సంబంధించిన అనేక అంశాల పరిష్కారానికి కృషి చేసిన ఈ నాయకత్వాన్ని ఎన్నుకోవటం అభినందనీయమని తెలియజేశారు. డా. ఎన్ మాధవరావు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వంతో కలిసి పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఆగస్టు 2వ తారీఖు జరిగే రాష్ట్ర ఎన్నికలలో సురేందర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ ఏకాభిప్రాయంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా డి రమేష్ వ్యవహరించారు, ఈ కార్యక్రమంలో డా. కే కిరణ్ కుమార్, డా. పానుగోటి రవికుమార్, డా. వి బ్రహ్మం, డా. బూరుగు శ్రీనివాస్, డా. డి సుజాత, డా. ఐ కిరణ్ కుమార్, పి శ్రీనివాస్, డా. ఎస్ బాబు, డా. పూర్ణచంద్రరావు, డా. శ్యాం ప్రసాద్, డా. శ్రీనివాస్ కుమార్, సిహెచ్ మల్లేశం, డా డి అరుణ, డా . శ్రీరామ్ రాకేష్, కే. రవికుమార్, డా. సిహెచ్ శ్రీనివాస్, డా. గంటయ్య గుప్తా, డా. సర్వేశ్వరరావు, సుజిత్ రెడ్డి, బి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# పటాన్చెరుఎస్ఐఆర్ లో పాల్గొనడం ప్రతి ఓటరు బాధ్యత: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**



పటాన్చెరు: (డివిజన్): కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పటాన్చెరును రాష్ట్రంలోనే ముందు స్థానంలో నిలిపేందుకు స్థానిక ఓటర్లు నిత్యం పాల్గొనాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి భారీగా విజ్ఞప్తి చేశారు. ఆదివారం జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన అవగాహన సమావేశాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా నిర్వహిం చారు. ఎస్ఐఆర్‌లో చేరేలా రిజిస్ట్రేషన్ చేయించుకోండి: అభివృద్ధికి ఓటు మూలం ఎంఎల్ఏ మహిపాల్ రెడ్డి ఉద్దేశ్యంలో ఓటు హక్కు ఉన్న ప్రజలే వద్ద ప్రభుత్వం దృష్టిలోకి వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం వస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరి ఓటు పటాన్చెరుకు భవిష్యత్ పునాది కావటం వల్ల స్థానికులు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పకుండా తమ వివరాలు నమోదు చేసుకోవాలని కోరించారు. పట్టణం ‘మినీ ఇండియా‘వివిధ రాష్ట్రాల ప్రజలు పవిత్ర ఓటుగా పాల్గొనండి. పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల ప్రజలు జీవనోపాధి కోసం స్థాయిగా నివసిస్తున్నారని, వారందరికీ ఓటు హక్కు ఉన్నందున అందరూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా ప్రత్యేకంగా ప్రార్థించారు. కులం, మతం, ప్రాంత భేదాలతో పాటుపడకుండా సమానంగా చూసుకుంటామని, అన్ని పండుగలు, పర్వదినాలను కలుసుకాగానే



నిర్వహిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రెజిస్ట్రేషన్ అవగాహనలో ఎంపికైన ప్రముఖులు, కార్మిక సంఘాల ప్రతినిధులు.వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వేదికపై ఎస్ఐఆర్ అంశంపై అవగాహన కోసం వివరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్ తదితరులు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రేషన్ డీలర్ల సంఘ నాయకుడికి గౌరవం ఈ కార్యక్రమంలో ఇటీవల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాయికోటి రాజును ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో మీ సమాచారాన్ని నమోదు చేయడం ద్వారా పటాన్చెరుతో పాటు రాష్ట్రస్థాయిలో కూడ ఎన్నికల రికార్డులు అప్‌డేట్ అవుతాయి. స్థానిక కార్యాలయాలలో సీఎస్ఆర్ కేంద్రాల వద్ద లేదా అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా అవసరమైన దస్తావజాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకోండి.

# మున్నూరు కాపు, పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో బోనాల వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని చింతకుంట, రాంనగర్, కిసాన్ నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాల్లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో, అలాగే మార్కండేయ నగర్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ, పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవాల్లో నగర మేయర్ లిశ్రీ కొలగాని శ్రీనివాస్‌లి గారు పాల్గొన్నారు.ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ శ్రీనివాస్ గారు రాష్ట్రంలో, జిల్లాలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల పండుగ ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటి సాంప్రదాయ పండుగలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గాజరామ శివరాం, తెల్ల లక్ష్మీ రమేష్, బండ రమణారెడ్డి, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, గడ్డి ప్రదీప్, భారీ అపర్ణ జితేందర్, మల్లికార్జున రాజేందర్, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల సరిత అశోక్, చల్ల స్వరూప రాణి హరి శంకర్, మున్నూరు కాపు సంఘం, పద్మశాలి సంఘం ప్రతినిధులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 350కోట్లు బకాయి పెట్టిన బిఆర్ఎస్, చెల్లించిన కాంగ్రెస్

## సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై 26**

సిరిసిల్ల పట్టణంలో బుతు స్థాయి నుండే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని 17, 18, 19 వార్డులో కార్యకర్తల సమావేశంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీనీ బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, మనం అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేట్టుగా పనిచేయాలని సూచించారు, పేదలకు ఎన్నో పథకాలను వర్తింపజేసేలా మన కాంగ్రెస్ పార్టీ పథకాలను అందింప చేస్తుందని తెలిపారు, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దిగి మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీని ప్రధాని కావాలి అనే నినాదంతో ముందుకెళ్లాలని తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేటీఆర్ గారు బతుకమ్మ చీరలు 350 కోట్లు పద్మశాలీలకు బకాయి పెట్టిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 350 కోట్లు బకాయిలు చెల్లించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదీ అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల శ్రీనివాస్,లింగంపల్లి గంగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆలువల చందు, కాంగ్రెస్ నాయకులు అల్లం సాయి ,భూమేష్ ,రమేష్ ,మార్గం లక్ష్మణ్ ,రాపల్లి కళ్యాణ్ ,కోడెం నాగభూషణం, నరసయ్య ,గంగాధర్, వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ “మన్ కీ బాత్“ కార్యక్రమాన్ని వీక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్ సూర్యనగర్ కాలనీలో 61వ బూత్ అధ్యక్షుడు కాల్వల జితేందర్ రెడ్డిలి నివాసంలో నిర్వహించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ “మన్ కీ బాత్“ కార్యక్రమంలో నగర మేయర్ లికొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల నిర్వహించే మన్ కీ బాత్“ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ, దేశాభివృద్ధి, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, యువత పాత్ర, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి అనేక అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వీక్షించి అందులోని సందేశాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షుడు పాదం శివరాజ్, బూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, చొల్లేటి యుగేందర్ రెడ్డి, కొత్త సతీష్ రెడ్డి, రాజిరెడ్డి, మోహన్, వెలిచాల రవీంద్ర, ద్యావ సత్యనారాయణ, గోపాల్ చారి, సంతోష్ కుమార్, హర్షవర్ధన్, దాడి పవన్ తో పాటు అధిక సంఖ్యలో డివిజన్ వాసులు పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువెత్తు రూపం

## 100 మందికి పైగా ఆస్పత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన యువ ఇంజనీరింగ్ విద్యార్థి బీజేపీ జిల్లా నాయకులు జాలే శ్రీను యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**



ఈనాటి వేగవంతమైన ప్రపంచంలో “మనకెందుకులే“ అని స్వార్థంతో ముందుకు పోతున్న సమాజంలో, ఒక యువకుడు మాత్రం మానవత్వమే పరమావధిగా జీవిస్తున్నాడు. ఆపదలో ఉన్న వారిని చూస్తే చలించిపోతూ, ఇప్పటివరకు 100 మందికి పైగా బాధితులను సకాలంలో ఆస్పత్రికి తరలించి ప్రాణదాతగా నిలిచాడు. సమాజ సేవ పట్ల ఆ యువ ఇంజనీరింగ్ విద్యార్థి చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. సంఘటన స్థలానికి క్షణాల్లో చేరుకుని...నగరంలోని ఒక ప్రముఖ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో చదువు కున్నసదరు విద్యార్థి, తన చదువుతో పాటు సమాజ సేవను ఒక బాధ్యతగా స్వీకరించాడు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడైనా, అత్యవసర వైద్య సాయం అవసరమైనప్పుడైనా... సమాచారం తెలియగానే స్వయంగా రెస్క్యూలో పాల్గొంటాడు. భయాందోళనలతో ఉన్న బాధితులకు ధైర్యం చెప్తూ, ప్రథమ చికిత్స అందిస్తూ, సొంత ఖర్చులతో లేదా ఆ కుటుంబ సభ్యులు చార్జీలు భోజనం పెట్టిన వారం రోజులు దగ్గరుండి అంబులెన్స్ సహాయంతో ఆస్పత్రికి తరలిస్తున్నాడు. సమయస్ఫూర్తితో ఎన్నో ప్రాణాలు కాపాడి...‘గోల్డెన్ అవర్’ (ప్రమాదం జరిగిన మొదటి గంట) విలువ తెలిసిన ఈ యువకుడు, కాలంతో పోటీపడి బాధితులను దవాఖానాలకు చేర్చడం వల్ల చాలామంది మృత్యుముఖం నుండి బయటపడ్డారు. కేవలం ఆస్పత్రికి చేర్చడంతోనే తన పని అయిపోయిందని అనుకోకుండా, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం, అవసరమైతే రక్తం దానం చేయడం లేదా రక్తం ఏర్పాటు చేయడం కూడా చేస్తుంటాడు.

“నాకు లభించే తృప్తి మాటల్లో చెప్పలేను“ ఈ సందర్భంగా ఆ విద్యార్థి మాట్లాడుతూ “రోడ్డుపై ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంటే చూస్తూ వెళ్లలేను. మనం ఇచ్చే ఒక ఐదు నిమిషాల సమయం, ఆపదలో ఉన్న వ్యక్తి ప్రాణాన్ని, వారి కుటుంబాన్ని నిలబెడుతుంది. ఒకరి ప్రాణం కాపాడినప్పుడు పొందే తృప్తి కంటే ఈ లోకంలో పెద్ద సంతోషం మరొకటి లేదు. యువత ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి సాయం చేయడానికి ముందుకు రావాలి“ అని పిలుపునిచ్చాడు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, “మానవత్వమే నా మతం“ అని చాటిచెబుతున్న ఈ యువ ఇంజనీర్‌ను స్థానికులు, కళాశాల యాజమాన్యం, పోలీసు అధికారులు మరియు బాధితుల కుటుంబ సభ్యులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# బిఆర్ఎస్ నాయకుల విమర్శలకు బీజేపీ కౌంటర్

## స్థానిక సమస్యలపై ముందు సమాధానం చెప్పాలి

### బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జులై**

సిరిసిల్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బీజేపీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ మాట్లాడారు. ప్రెస్ మీట్‌లో దీ=ా జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ, బీజేపీ నాయకులపై విమర్శలు చేసే ముందు సిరిసిల్లలో నెలకొన్న స్థానిక సమస్యలు, మున్సిపల్ వ్యవహారాలపై దీ=ా నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వైస్ చైర్మన్‌కు సంబంధించిన అంశంలో పోలీస్ స్టేషన్‌లో ఖీ×= నమోదైందని పేర్కొంటూ, మున్సిపల్ పాలనలో అవినీతి జరిగిందని ఆరోపించారు. సంబంధిత అంశాలపై బాధ్యత వహించి అంబేద్కర్ చౌక్ వద్ద రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత దీ=ా పదేళ్ల పాలనను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే ధర్నా చౌక్‌ను అప్పటి ప్రభుత్వం ఎత్తివేసిందని విమర్శించారు. గ్లోబరీనా సంస్థ వ్యవహారంలో ఇంటర్ విద్యార్థుల మరణాలపై అప్పటి ప్రభుత్వం బాధ్యత వహించలేదని ఆరోపించారు. అలాగే పదో తరగతి, ఇతర పోటీ పరీక్షల పేపర్ లీకేజీల విషయంలోనూ అప్పటి పాలకులు నైతిక బాధ్యత తీసుకోలేదని పేర్కొన్నారు. పేపర్ లీకేజీలు, నిరుద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం పోరాటం చేశారని, యువతకు అండగా నిలిచారని శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్‌పై నిరాధార విమర్శలు చేస్తే రాజకీయంగా దీటైన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల




అభివృద్ధిపై బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. గడిచిన రెండున్నర సంవత్సరాల్లో స్థానిక ఎమ్మెల్యే కొత్తగా ఎన్ని అభివృద్ధి పనులు ప్రారంభించారో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. అభివృద్ధి కంటే కమిషన్లకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు.దేశం ముందు పార్టీ తరువాత ప్రజల అభీష్టం మేరకు ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పాలన అందిస్తున్నారు ప్రధానమంత్రి మోడీ గారు అని తెలియజేశారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న వారిపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. లి“బెదిరింపులకు బీజేపీ భయపడదు. సిరిసిల్ల ప్రజల సమస్యలు, అభివృద్ధి, యువత హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. విమర్శలకు మాటలతో కాదు వాస్తవాలు, ప్రజాక్షేత్రంలో పోరాటంతో సమాధానం చెబుతాం అని దుమాల శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాం ప్రసాద్, మోర శ్రీహరి, దూడం సురేష్, సిద్ధి దేవరాజు, వాడన్నాలశేఖర్ రేగుల కనకయ్య, గాలి శ్రీనివాస్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

- దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయం
- దేశంలో యువత పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తి:
- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**



నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఈ దేశ యువ చైతన్యం సాధించిన ఘన విజయమని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దేశంలో మహిళలు, యువత చేస్తున్న పోరాటాలకు ఈ విజయం స్ఫూర్తినిస్తుందని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే అవినీతి బురదలో నిండా మునిగిపోయిన బీజేపీ కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైందని ఆయన అన్నారు. విద్యా వ్యవస్థతో పాటు అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి, దేశ యువత ఆశలను,ఆశయాలను అధికార మదంతో అణచివేయాలని చూసిన మోడీ నియంతృత్వానికి రోజులు దగ్గర పడ్డాయని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఈ దేశ యువత పోరాటాన్ని ఆపబోదని, రాబోయే కాలంలో అన్ని శాఖల మంత్రులు, మోడీతో సహా గద్దె దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ దేశ యువత చేస్తున్న పోరాటంలో వారితో పాటు నిలిచి లాఠీ దెబ్బలు తిని, అక్రమ అరెస్టులకు సైతం సిద్ధపడిన కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పోరాట స్ఫూర్తి తమకు ఆదర్శమని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుచూపకుండా మోడీ నియంతృత్వానికి వ్యతిరేకంగా, జాతి, కుల, మత, ప్రాంతీయ భేదాలను తొలగిస్తూ పోరాడి, విజయం సాధించిన ఈ దేశ యువత పోరాట స్ఫూర్తిని పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# డిపి ని మర్యాద పూర్వకంగా కలిసిన బోయిన వేణు



**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

నూతనంగా వచ్చిన డీపీ రాయిగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు పంచాయతీ అధికారి టీ రాంబాబుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసార్..

# బాలలపై ‘ముస్కాన్’ పంజా!

**వికారాబాద్‌లో 103 మంది చిన్నారులకు విముక్తి. 86 మంది బాల కార్మికులు, 16 మంది డ్రాపౌట్లు**

**47 కేసులు నమోదు. ఇతర రాష్ట్రాలకు చెందిన 33 మంది పిల్లలకు రక్షణ । బాల్య వివాహంపై ఒక కేసు నమోదైందని**

**నేషనలిస్ట్ వాయిస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా**

ఈనాటి పిల్లలే రేపటి పౌరులు బాలలను పనుల్లోకి దింపుతున్న ముఠాలు,చదువుకు దూరం చేస్తున్న పరిస్థితులు,బాల్య వివాహాలకు తెరతీస్తున్న కుటుంబాలపై వికారాబాద్ జిల్లా పోలీసుల ‘ఆపరేషన్ ముస్కాన్‌శ××’ పంజా విసురుతోంది.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఆదేశాల మేరకు కొనసాగుతున్న ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో ఇప్పటివరకు 103 మంది చిన్నారులను రక్షించడం కలకలం రేపుతోంది. వీరిలో ఏకంగా 86 మంది బాల కార్మికులు ఉండటం జిల్లాలో బాలల పరిస్థితికి అద్దం పడుతోంది.రక్షించిన వారిలో 95 మంది బాలురు,8 మంది బాలికలు ఉన్నారు.మరో 16 మంది పాఠశాల మానేసిన చిన్నారులను గుర్తించి రక్షించగా,బాల్య వివాహానికి సంబంధించిన ఒక బాధితురాలిని కూడా అధికారులు కాపాడారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చి వివిధ పనుల్లో నిమగ్నమైన 33 మంది చిన్నారులను రక్షించడం ఆపరేషన్ తీవ్రతను తెలియజేస్తోంది.47 కేసులు. 71 మంది తల్లిదండ్రుల చెంతకుఆపరేషన్ ముస్కాన్‌శ××లో భాగంగా ఇప్పటివరకు 47 కేసులు నమోదు చేశారు. రక్షించిన 103 మంది చిన్నారుల్లో 71 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.మరో 32 మందిని సంరక్షణ గృహాలకు తరలించారు. పిల్లల భద్రత,కుటుంబ పరిస్థితులు,విద్యాభ్యాసం తదితర అంశాలను పరిశీలిస్తూ తదుపరి చర్యలు చేపడుతున్నారు.అధికారుల సమన్వయంపై సమీక్ష ఆపరేషన్ ముస్కాన్‌శ×× అమలుపై జిల్లా స్థాయి 3వ కన్వర్జెన్స్ సమావేశం శనివారం వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయం (డీపీఓ) కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.జిల్లా అదనపు ఎస్పీ రాజేశ్ మీనా,ఐపీఎస్ సమావేశానికి హాజరై మూడు సబ్ డివిజన్లకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ బృందాలు, సంబంధిత శాఖల అధికారులు,భాగస్వామ్య విభాగాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం, పాఠశాలలకు దూరమైన పిల్లలను తిరిగి విద్యా వ్యవస్థలో చేర్చడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, నిరాశ్రయులు,ప్రమాదంలో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కేసులో ఆలస్యం లేకుండా స్పందించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.చిన్నారుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.‘బాల్యం’ను కాపాడే ఆపరేషన్ చిన్నారులను పనుల్లో పెట్టుకునే యజమానులు, బాలల హక్కులను ఉల్లంఘించే వ్యక్తులు, బాల్య వివాహాలకు పాల్పడే కుటుంబాలపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులు దృష్టి సారిస్తున్నారు.బాలల హక్కుల పరిరక్షణతో పాటు రక్షించిన చిన్నారులు తిరిగి ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లకుండా వారి భవిష్యత్తుపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్‌శ××ను మరింత ముమ్మరం చేసి,బాల కార్మిక వ్యవస్థ,బాల్య వివాహాలు,డ్రాపౌట్లు, నిరాశ్రయ,ప్రమాదంలో ఉన్న చిన్నారుల సమస్యలపై నిరంతరం చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ముస్కాన్‌శ××లో ఇప్పటివరకు..103 రక్షించిన చిన్నారులు95 బాలురు8 బాలికలు86 బాల కార్మికులు 16 పాఠశాల మానేసిన పిల్లలు1 బాల్య వివాహ బాధితురాలు33 ఇతర



రాష్ట్రాలకు చెందిన పిల్లలు47 నమోదైన కేసులు71 తల్లిదండ్రులకు అప్పగింత32 సంరక్షణ గృహాలకు తరలింపుసమన్వయంతో.మరింత దూకుడుగా సమావేశంలో ఏ హెచ్ టి యు ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. అన్వర్ పాషా,డి సి పియు ఇన్‌చార్జ్ కాంతారావు,షఫీ, అంజనేయులు, యాదయ్య,(ఏ ఎల్ ఓ) సంతోష్ రెడ్డి,చైల్డ్‌లైన్ ప్రతినిధి రాజు నాయక్, మహేష్, ఆనంద్,నరేష్ కుమార్ (లీగల్ సెల్), రాజిత (బాలసదనం ఇన్‌చార్జ్),సాధన ఎన్జీవో ప్రతినిధి నర్సింలు,పి ఎల్ పౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పిల్లోడి లక్ష్మయ్య ఏ హెచ్ టి యు బృందం సభ్యులు రామకృష్ణతో పాటు మూడు సబ్ డివిజన్ల ఆపరేషన్ ముస్కాన్ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# కార్గిల్ వీరులకు బీఆర్ఎస్వీ ఘన నివాళి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 26**

విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్ల త్యాగాలను స్మరించిన కంచర్ల రవి గౌడ్ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీర జవాన్లకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు, దేశభక్తి యావత్ భారతీయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. యువత అమర వీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, దేశ రక్షణ పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కని వేణు యాదవ్, మల్యాల ప్రవీణ్, శివ, ధనికె రాజు, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# దోస్త్ బిర్యానీ పాయింట్ ఘనంగా ప్రారంభించిన దీపక్ చౌదరి





**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**

ఆదివారం ఖమ్మం బస్ డిపో రోడ్, డీఆర్‌డీఏ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన దోస్త్ బిర్యానీ పాయింట్ను కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షులు. నాగళ్ళ దీపక్ చౌదరి. రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్. బాణాల లక్ష్మణ్ , డీసీసీ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వైస్ ప్రెసిడెంట్. కోసూరి ప్రసాద్, నగర కార్యదర్శి గొడవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి కోనేటి నారాయణ, 50వ డివిజన్ అధ్యక్షులు బి. రెడ్డి రమేష్, తుళ్లూరి గిరి, నాగళ్ళ నరేందర్, సోమ సత్యనారాయణ, అరుణ్ రాజ్, రాము నాగుల్ మీరా , కొత్తపల్లి రమణ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన దోస్త్ బిర్యానీ పాయింట్ విజయవంతంగా అభివృద్ధి చెందాలని, ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షిస్తూ,నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# ప్రజల కష్టాల్లో అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**19వ డివిజన్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.చామకూరి**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, వ్యవసాయ శాఖ మంత్రి.తుమ్మలనాగేశ్వరరావు సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎమ్ ఆర్ ఎఫ్) చెక్కులను ఆదివారం ఖమ్మం నగరంలోని 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ లబ్ధిదారులకు నాలుగు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.గ్రంథాలయ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల అంజిరెడ్డి, షేక్ ముక్తార్, మదూరి సైదారావు, సంపటం నరసింహారావు, వడ్డెబోయిన శ్రీను, ధరమళ్ళ భాస్కర్, పాషా, శివరాం,స్రవంతి, శ్యామల, మాల వెంకట్, శనగల వీరాస్వామి, గోపాల్, రాము, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞతను చాటిన త్రివేణి పేరెంట్స్ డే వేడుకలు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26



"మాతృదేవో భవ... పితృదేవో భవ" అనే భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతూ త్రివేణి టాలెంట్ స్కూల్స్‌లో పేరెంట్స్ డే సెలబ్రేషన్స్2026ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులే ప్రతి బిడ్డకు తొలి గురువులని, వారి ప్రేమ, త్యాగం, మార్గదర్శకత్వమే పిల్లల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, కుటుంబ విలువలు, సంస్కృతి, క్రమశిక్షణ, నైతికతలను పిల్లల్లో పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర అమూల్యమని అన్నారు. పాఠశాల తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు కవితలు, పాటలతో అలరించగా, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు సంప్రదాయబద్ధంగా పాదపూజ నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలకు అక్షతలు వేసి ఆశీర్వదించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు కిడ్స్ ఇంచార్జ్ స్వప్న విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందన పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి జ్ఞాపకార్థంగా ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమం తల్లిదండ్రులు, విద్యార్థుల మధ్య ఆప్యాయతను మరింత బలోపేతం చేస్తూ భావోద్వేగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు. విద్యార్థినీ-విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ఆగస్టు 10 న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

సిఐటియు - రైతు సంఘం - వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

కరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి జూలై 26



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బి.వై. నగర్ లో గల కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్ల కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియూ రైతు సంఘం - వ్యవసాయ కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి గారి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియుజిల్లా కార్యదర్శి కోడం రమణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ గార్లు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు , అఖిల భారత కిసాన్ సభ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు , గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించి ఆగస్టు 10 న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున జైల్ భరో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు , రైతులు , వ్యవసాయ మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడా పెట్టుబడి దారులు కార్పొరేట్లకు కార్మికుల కష్టాన్ని దోచిపెట్టే విధంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని ఈ లేబర్ కోడ్స్ అమలైతే ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిదినం అమలయ్యే ప్రమాదం ఉందని, కనీస వేతనాల హక్కు బలహీనపడుతుందని, స్కీం వర్కర్లకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు కూడా హరించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని , నూతనంగా తీసుకొచ్చిన విత్తన చట్టాన్ని సవరించాలని , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి నిర్వీర్యం చేయకుండా యధావిధిగానే కొనసాగించి మరింత బలోపేతం చేయాలని , కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకొని ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక , రైతు , వ్యవసాయ కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక చట్టాలు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జైల్ భరో కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు , ఉపాధి కూలీలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు - 10 సోమవారం రోజున ఉదయం 10 గంటల వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు అందరూ చేరుకోవాలని తెలిపారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు సూరం పద్మ జిల్లా నాయకులు కోల శ్రీనివాస్ , జిందం కమలాకర్ , బింగి సంపత్ , సందుపట్ల

# 1 టౌన్ ప్రాంతంలో 21వ డివిజన్ లో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26



ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా డిసిసి ఖమ్మం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు అంజిరెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ. ఈ కార్యక్రమంలో ముక్తార్ వడ్డేబోయిన శ్రీను సైదా రావు, సంపత్ నరసింహరావు శివకుమార్,సతీష్ , కృష్ణ, ఖర్నాకర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి. తుమ్మల నాగేశ్వరరావు. చొరవతో ప్రజలకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిధులు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నాయకులకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘాన్సీ మియా గూడా దేవాలయంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ కళ్యాణం

శంషాబాద్. జూలై 26. నేషనలిస్ట్ వాయిస్.



శంషాబాద్ మండలంలోని ఘాన్సీనియా గూడ శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారి వెంకన్న తెలిపారు. ఆషాడ మాసం వేడుకలలో భాగంగా ఈనెల 21వ తేదీ మొదటి మంగళవారం అమ్మవారికి పసుపు కుంకుమ అలంకారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండవ మంగళవారం అయిన ఈనెల 28వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 10. గంటల 30 నిమిషాలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందని కే వెంకన్న తెలిపారు. కళ్యాణ వేడుకలలో పాల్గొనదలచిన భక్తులు ముందుగా ఆలయంలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆలయ రికార్డ్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్, ఆలయ పూజారులు పగుడాల శ్రీశైలం, మడపతి మల్లికార్జున్ అందుబాటులో ఉంటారని వివరించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలనుకునేవారు 93479 99961 మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు . కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన సూచించారు.



# గిరిజన విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- హాస్టళ్లలో నాణ్యమైన వసతులు కల్పించాలి.
- గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

(నేషనలిస్ట్ వాయిస్) జులై 26, పినపాక ప్రతినిధి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వసతి గదులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారికి అందుతున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం ఆహారం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎదురవుతున్న సమస్యలను విద్యార్థినులు వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా విద్యార్థినులతో కలిసి హాస్టల్‌లో భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతి సదుపాయాలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్య బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, మైనారిటీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవానికి బయలుదేరిన అశ్వాపురం మండల ఎస్సీ సెల్ నాయకులు

- జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఓరుగంటి రమేష్ బాబు

(నేషనలిస్ట్ వాయిస్) జులై 26, పినపాక ప్రతినిధి.

పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఓరుగంటి రమేష్ బాబు సూచనలతో, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ గద్దల రమేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఎస్సీ సెల్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయ్యేందుకు, నూతనంగా ఎన్నికైన అశ్వాపురం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీ రావులపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగూడెంకు బయలుదేరారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ ఓరుగంటి రమేష్ బాబు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే, ఎస్సీ సెల్ మరింత బలోపేతమై పార్టీ అభివృద్ధికి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ, ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతం కావాలని కోరుకున్నారు.




# దశదినకర్మలకు హాజరైన అశ్వాపురం మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

(నేషనలిస్ట్ వాయిస్) జులై 26, పినపాక ప్రతినిధి.



ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం వెంకటాపురం గ్రామ పంచాయితీ లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు సోయం శ్రీను దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం గొందిగూడెం గ్రామపంచాయతీలో కందుల శ్రీనివాస్ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అశ్వాపురం మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మాజీ ఎం పి పి కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్,మాజీ మార్కెట్ డైరెక్టర్ గుంపెన శ్రీనివాస్, గొర్రెముచ్చు వెంకటరమణ, తాటి పూజిత,ఉప సర్పంచ్ గాడిద మహేష్,చుంచు రామూర్తి,అరసవేల్లి పవన్,కొండ్రు రాజు,తాటి వెంకటేశ్వర్లు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీ ఏనుగుల రాకేష్ రెడ్డికి ఘనస్వాగతం

- సన్మానించిన గొల్లగూడెం సర్పంచ్ & ఉప సర్పంచ్

(నేషనలిస్ట్ వాయిస్) జులై 26, పినపాక ప్రతినిధి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా అశ్వాపురం మండలం గొల్ల గూడెం గ్రామానికి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & ఉమ్మడి వరంగల్‌బి నల్గొండబి ఖమ్మం జిల్లాల కంటెస్టెడ్ ఎమ్మెల్సీ శ్రీ ఏనుగుల రాకేష్ రెడ్డి గారు ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ గారి నివాసానికి విచ్చేసిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన... గొల్లగూడెం సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ కోండ్రు సోమయ్య & బొల్లినేని గణేష్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు. అనంతరం రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని నాయకులతో కార్యకర్తలతో విందులో పాల్గొనడం జరిగింది.

# 18 ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26

ఖమ్మం : 18 ఏళ్ల తర్వాత పూర్వ మిత్రులు ఒక చోట కలిశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007- 08 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన విద్యార్థులు నేడు అనగా ఆదివారం నాడు ఒక చోట కలిసి ఆడి పాడారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదో చేయాలనే తపనతో తమ పాఠశాలకు 20 వేల ఆర్థిక సాయం అందించారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత అందరూ ఎక్కడికి ఎక్కడికో వెళ్ళి చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూ స్థిరపడి పోయారు. ఎన్నోసార్లు కలుద్దామనుకున్న బిజీ షెడ్యూల్ లో కలవలేక మిత్రులను కలవాలి అనే తపనతో ఉన్నవారికి నగరంలోని గొల్లగూడెం ప్రాంతంలో ఉన్న కావేరీ రిసార్ట్స్ వేదికగా మారింది. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని సన్మానించి తమకు ఉపాధ్యాయుల పై ఉన్న అమితమైన గౌరవాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి బాధ్యుడు గా వ్యవహరించిన దూసరి కళ్యాణ్ ను ఉపాధ్యాయులు, తోటి మిత్రులు అభినందించారు.



# చెర్వుగట్టు లో భారీ అగ్నిప్రమాదం

**శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రాణనష్టం జరగలేదు..**
**ఆస్తి నష్టం కలిగింది..**
**వారి జీవనాధారం కాలీ బూడిదయింది..**
**నకిరేకల్ శాసనసభ్యులు : వేముల వీరేశం**









**నేషనలిస్ట్ వాయిస్ చండూరు/నార్కట్ పల్లి మండలం జులై 26**

నల్గొండ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రంమైన నార్కట్పల్లి మండలం చెర్వుగట్టు లో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ అగ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. కొండ కింద ఉన్న నంది విగ్రహం ముందు ఉన్న ఒక బొమ్మల దుకాణంలో మొదట మంటలు అంటుకున్నాయి, ఈదురుగాలుల ధాటికి మంటలు వేగంగా పక్కనే ఉన్న ఇతర షాపులు, తోపుడు బండ్లకు విస్తరించాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.

### అగ్నిప్రమాదం తీవ్రతకు హారతి కర్పూరమే కారణమా?

ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెర్వుగట్టులో జరిగిన అగ్నిప్రమాదానికి గల కారణాలపై అధికారులు తమ విచారణను ముమ్మరం చేశారు.గుట్ట కింద ఉన్న ఒక బొమ్మల దుకాణంలోనే తొలుత మంటలు అంటుకున్నట్లు అధికారులు గుర్తించారు.దుకాణంలో పూజా సామాగ్రి, అగర్‌బత్తీలు,హారతి కర్పూరం వంటి త్వరగా మండే స్వభావం ఉన్న వస్తువులతో పాటు పెద్ద మొత్తంలో బొమ్మలు, ప్లాస్టిక్ సామాగ్రి ఉండటమే ప్రమాద తీవ్రతకు కారణమని తెలుస్తోంది.ఈ వస్తువుల వల్లే మంటలు చాలా వేగంగా ఇతర ప్రాంతాలకు వ్యాపించాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

### భారీగా ఆస్తి నష్టం:

చెర్వుగట్టు అగ్నిప్రమాదంలో రూ.2.5 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. జరిగిన భారీ అగ్నిప్రమాదంపై స్థానిక సర్పంచ్ స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో సుమారు 17 దుకాణాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయని ఆయన తెలిపారు.ఏకాదశి పర్వదినం సందర్భం కావడంతో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు షాపుల్లో పెద్ద ఎత్తున సామాగ్రిని నిల్వ ఉంచారని,ఆ వస్తువులతో పాటు భారీగా నగదు కూడా అగ్నికి ఆహుతైందని వెల్లడించారు.దుకాణాలతో పాటే పక్కనే ఉన్న గ్రామపంచాయతీ రికార్డు రూమ్‌కు కూడా మంటలు వ్యాపించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. మొత్తంగా ఈ ప్రమాదం వల్ల రూ.2.5 కోట్లకు పైగా ఆస్తి నష్టం సంభవించిందని సర్పంచ్ వివరించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ: చెర్వుగట్టు లో జరిగిన అగ్నిప్రమాదం వార్త తెలుసుకొని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చెర్వుగట్టు కు చేరుకొని ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రాణనష్టం జరగలేదు,ఆస్తి నష్టం జరిగిందని, మొదటగా ప్రాణ నష్టం కలుగకుండా కాపాడగలిగామని అన్నారు.వారి జీవనాధారం ఆ యొక్క దుకాణాలు,అలాంటి దుకాణాలు తగలబడి పోయి కాలీ బూడిదైనవి అని,వారికి ప్రత్యామ్నాయం లేదు.దుకాణాలే వారి జీవనాధారం అని తెలిపారు.దుకాణాలలో ఎంతవరకు సరుకు ఉన్నది,ఎంత విలువ చేసే వస్తువులు ఉన్నవి,వాటిని అంచనా కట్టి దానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వం పంపిస్తామని ప్రభుత్వం వైపు నుండి ఎంత వరకు సహాయం అందితే అంతవరకు సహాయ సహకారాలు అందించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పక్కనే ఉన్న గ్రామ పంచాయతీలోని రికార్డులు తగలబడి పోయిన దాని పై స్పందిస్తూ మండల ఆఫీసులో గాని, తహసిల్దార్ కార్యాలయంలో గాని వాటిని మరలా తెప్పించుకో వచ్చాను అని తెలిపారు.

# గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో సాయి సత్య వ్రతం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**

ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఆదివారం శ్రీ సాయినాథునికి గోధుమలతో అభిషేకం, నిర్వహించారు . భక్తిశ్రద్ధలతో సుమారుగా 200 మంది జంటలు శ్రీసాయి సత్య వ్రతం లో కూర్చున్నారు . జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి . ఈ కార్యక్రమానికి భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , రాజ్యలక్ష్మి అతిధులుగా వచ్చారు . ఈ కార్యక్రమం మొత్తం మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగాయి . మందిర ప్రధాన పూజారులు కిరణ్ శర్మ , జనార్ధన చార్యులు , అర్వపల్లి నిరంజన్ , పివిడి ప్రసాద్ , కురు వేళ్ళ జగన్ మోహన్ రావు , వేల్పురి సత్యనారాయణ , డాక్టర్ వేములపల్లి నరేష్ , గన్నవరపు నాగేశ్వరరావు , సిమెంట్ మురళి మరియు ఖమ్మం పుర ప్రముఖులు డాక్టర్స్ పాల్గొన్నారు



# సంబరంగా శ్రీ అక్క మహాంకాళి

**- శ్రీ బీరప్ప బోనాల మహోత్సవం**
**రాల్లగూడ లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్. జులై 26. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్‌లోని రాళ్లగూడ బీరప్ప గుడి ప్రాంగణంలో 'శ్రీ అక్క మహాంకాళి – శ్రీ బీరప్ప బోనాల మహోత్సవం' కన్నుల పండువగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ పవిత్రమైన వేడుకలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి స్వామివారి ఆశీస్సులు పొందారు. తెలంగాణ ప్రజల సంప్రదాయ ప్రకారం నిర్వహించే బోనాల వేడుకలు మన సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకలు అని ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ఏడాదికి ఒకసారి వచ్చే బోనాల వేడుకలను ప్రజలందరూ కలిసిమెలిసి సంతోషంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. శంషాబాద్ రాళ్లగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో బోనాల ఊరేగింపు సాంప్రదాయ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు విశేష సంఖ్యలో విచ్చేసిన భక్తులు, స్థానిక ప్రజలతో పాటు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు స్థానిక మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మున్సిపల్ మాజీ చైర్మన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బండి శ్రీకాంత్ యాదవ్, తోకల మురళి యాదవ్, జ్ఞానేశ్వర్ యాదవ్, పిల్లనగ్రోయాల నాగేష్ యాదవ్, మామిళ్ళ అర్జున్ యాదవ్, కోడూరు ఆంజనేయులు, జంగయ్య, బిక్షపతి పాల్గొన్నారు.



# వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన మైలారం బిక్షపతి

**శంషాబాద్. జూలై 26. నేషనలిస్ట్ వాయిస్.**






శంషాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కాచారం మాజీ సర్పంచ్ మైలారం బిక్షపతి ప్రతిభ కనబరిచారు. ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో 83 కిలోల విభాగంలో పాల్గొన్న బిక్షపతి 360 కిలోల బరువు ఎత్తి తన ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. నార్సింగి మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్ చేతుల మీదుగా బిక్షపతి కి మెడల్ అందజేసి అభినందించారు . శంషాబాద్ మండల కాంగ్రెస్ నాయకుడుగా కొనసాగుతున్న బిక్షపతి శారీరధారుడ్య పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల నిర్వాహకులు ఆయనను అభినందించారు. క్రీడలు మనిషిని సంపూర్ణ ఆరోగ్యంతో ఉంచడంతోపాటు వారిలో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తాయని బిక్షపతిని ఆదర్శంగా తీసుకుని అందరూ తగిన మోతాదులో వ్యాయామం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మైలారం బిక్షపతి మాట్లాడుతూ తాను బాడీ బిల్డర్ అని వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకొని పోటీలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. క్రీడలు పోటీలు అంటే తనకు అమితమైన ఇష్టమని అందుకే వీటిలో పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# భారీ కల్తీ అల్లం పేస్ట్ తయారీ కేంద్రంపై దాడి అక్రమ తయారీ యూనిట్‌పై కేసు నమోదు

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం జులై 26**

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రవి, రామన్నపేట ఎస్సై జి. సతీష్ మరియు పోలీసు సిబ్బంది రామన్నపేట సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా, ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో అల్లం పేస్ట్ డబ్బాలను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్‌ను విచారించగా, ఆ అల్లం పేస్ట్‌ను కీసర ప్రాంతంలోని ఒక తయారీ యూనిట్‌లో తయారు చేసినట్లు వెల్లడించాడు.వెంటనే పోలీసులు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కీసరలోని సంబంధిత తయారీ కేంద్రంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కల్తీ అల్లం పేస్ట్‌ను అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ప్రాంగణంలో సోదాలు నిర్వహించి, కల్తీ తయారీకి ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, యంత్రాలు, తయారైన అల్లం పేస్ట్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తుందని హెచ్చరించింది. ప్రజలు కూడా ఆహార పదార్థాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని సూచించింది.ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందిస్తూ, జిల్లా పోలీసు యంత్రాంగం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో చేపట్టిన ఈ దాడిని ప్రశంసించారు.




# సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేవ్

**శంషాబాద్ జూలై 26. నేషనలిస్ట్ వాయిస్**

త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్‌లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు.భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు.అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.



# ఆవోపా మెరిట్ విద్యార్థులకు అవార్డుల ప్రదానం

**- పేద విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్**

**హుజురాబాద్/జమ్మికుంట జులై 26 ప్రజసాక్షి ప్రతినిధి**

జమ్మికుంట పట్టణ పరిధిలో ఆవోపా ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి గాను 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరిట్ విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ హాజరై విద్యార్థులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి అవార్డులతో సత్కరించడం ఎంతో సంతోషకరమన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాల వల్ల పిల్లలలో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని, ఒకరినొకరు స్ఫూర్తిగా తీసుకొని మరింత ఉత్తమ ప్రతిభ కనబరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆవోపాలో ఉన్న నిరుపేద విద్యార్థులకు కూడా అందరూ వెన్నంటి ఉండి, వారి విద్యాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కోసం ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఆవోపా కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందా రాజు, ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్, జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రముఖులు వీరబొమ్మ రమేష్, సామ నారాయణ, పీవీ రామకృష్ణ, బచ్చు రమేష్, లెంకలపెల్లి శరత్, సుధాకర్, రమేష్, పద్మ, అకినపెల్లి శ్రీనివాస్, కొండ్లె నాగేష్, రాంబాబు ఆవోపా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మనికి బాత్ లో పాల్గొన్న... కొండా గోపి బీజేపీ అగ్రనేత

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ జూలై 26**

ఆదివారం ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ మన్ కి బాత్ కార్యక్రమం ఖమ్మం జిల్లా కిసానమోర్చా ఆధ్వర్యంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం బుర్రా శ్రీను ఇంటివద్ద మండల అధ్యక్షులు కొండా గోపీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా కిసానమోర్చా అధ్యక్షులు నరుకుళ్ళ. వెంకటేశ్వరరావు, కిసానుమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి. రమేష్ సీనియర్ నాయకులు మందనపు. సుబ్బారావు. మద్దిన్ని వెంకటేశ్వరరావు, మండేపూడి వేరేనాగేశ్వరావు. దొడ్డప్పిన్ని కృష్ణయ్య, ఏనుగుల సుమన్, కొమ్మిన్ని కృష్ణరావు, చింతనిప్పు రామారావు మరియు కొండా వెంకన్న మరియు మండల నాయకులు ఇమ్మడి సత్యనారాయణ, కొండా వెంకన్న,కోరిపల్లి శ్రీను, సిద్ధార్థ, కోయిన్ని నరసింహారావు, వేముల ఎల్లయ్య, నారపగు నరసింహారావు,బల్లి పిచ్చా రావు , మల్లేశ్వరరావు కార్యకర్తలు, రైతులు పాల్గొని ప్రధాని మోదీ సందేశాన్ని వినటం జరిగింది.





# నేడు రైతు వేదికలో విత్తన మేళా రైతులు సద్వినియోగం చేసుకోవాలి వ్యవసాయ అధికారి అనిల్

**నాగర్ కర్నూల్ జులై 26 నేషనలిస్ట్ వాయిస్,**



నేడు 27 సోమవారం నుండి బుధవారం 29 వరకు మండల కేంద్ర రైతు వేదిక (లింగాల) లో "విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి అనిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విత్తనమేల కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని రైతులకు వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఎల్-నినో ప్రభావం కారణంగా వర్షపాతం అనిశ్చితంగా ఉండటంతో రైతులు వరి సాగుపై సందిగ్ధంలో ఉన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తక్కువ నీటి అవసరమున్న పప్పుధాన్యలు, కూరగాయలు, నూనె గింజలు ,చిరుధాన్యాల పంటల సాగును ప్రోత్సహించేం దుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.అందువల్ల మండలంలోని అన్ని విత్తన విక్రయ డీలర్లు కంది, పెసర, మినుము, ఉలవలు, అలసంద, ఆముదం, జొన్న, సజ్జ, రాగి, కూరగాయలు తదితర విత్తనాలతో పాటు రైతులు కోరే ఇతర పంటల విత్తనాలను కూడా తగినంత పరిమాణంలో అందుబాటులో ఉంచి, సోమవారం నుండి రైతు వేదిక లింగాల లో విక్రయించవలెను.డీలర్లందరూ పై ఆదేశాలను తప్పనిసరిగా పాటించి, రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులో ఉంచి, విత్తన మేళా విజయవంతం కావడానికి పూర్తి సహకారం అందించవలెను. ఈ సూచనలను తప్పనిసరిగా అమలు చేయవలసిందిగా ఆదేశించడమైనది.మండల వ్యవసాయ అధికారి, లింగాల

# కరువు కోరల్లో గ్రామీణ జీవనం.. వర్షాల కోసం రైతుల ఎదురుచూపులు

**పెన్ పహాడ్ జూలై 26 నేషనలిస్ట్ వాయిస్:**



సకాలంలో వర్షాలు కురవకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సాగు కోసం సిద్ధం చేసిన పొలాలు వర్షం లేక బీడుగా మారాయి. బోర్లు, బావుల్లో నీటి మట్టం గణనీయంగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ తగిన వర్షపాతం లేక వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటల సాగు ఆశించిన స్థాయిలో జరగలేదు. ఇప్పటికే విత్తిన పంటలు ఎండిపోతుండగా, ఇంకా చాలామంది రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తూ సాగును వాయిదా వేస్తున్నారు. పశువులకు తాగునీరు, మేత కొరత కూడా రోజు రోజుకూ పెరుగుతోంది. చెరువులు, కుంటలు ఎండి పోవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. వ్యవసాయ అధికారులు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. అవసరమైతే ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి, రైతులకు ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. వర్షాలు త్వరలో కురవకపోతే వ్యవసాయం మాత్రమే కాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ జులై 26 నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలోనూ వర్షపాతం తగ్గిన నేపథ్యంలో గ్రామీణ ప్రజలు, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ముందస్తు చర్యలపై విస్తృత అవగాహన కల్పించేందుకు జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల నీటిమట్టాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, గ్రామీణ ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్వహించే గ్రామసభల్లో రైతులు, గ్రామస్థులకు ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల ఏర్పడే పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామసభల్లో ముఖ్యంగా వ్యవసాయ పంటలకు సంబంధించి ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక (కాంటింజెన్సీ ప్లాన్), తాగునీటి నిర్వహణ, నీటి సంరక్షణ చర్యలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటు, వ్యవసాయ క్షేత్రాల్లో ఫార్మ్ పాండ్ల నిర్మాణం, పర్కొలేషన్ ట్యాంకుల ఏర్పాటు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో జూలై 30న గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించి, రైతులు, మహిళా సంఘాలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు), మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), డివిజనల్ పంచాయతీ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు గ్రామసభల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షించి, ఎక్కడా నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామసభలు విజయవంతంగా నిర్వహించిన అనంతరం సంబంధిత వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి వెంటనే పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మనుబోతులపాడు కోయ ఆదివాసులపై దౌర్జన్యం చేసిన ఫారెస్ట్ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**(నేషనలిస్ట్ వాయిస్) జులై 26, పినపాక ప్రతినిధి.**

ఈనెల 17వ తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని ఫారెస్ట్ సిబ్బంది మనుబోతులపాడు గ్రామ పంచాయతీకి చెందిన కోయ ఆదివాసి మహిళలపై విచక్షణ రహితంగా దాడి చేసిన కేసులో ఈ రోజు మానవ హక్కుల వేదిక ఐదుగురు సభ్యుల బృందం బాధితులను కలిసి వివరాలు సేకరించింది. మనుబోతులపాడు జిపిలో భాగంగా ఉన్న పొడియం నాగేశ్వరరావు గుంపు హామ్లెట్ లో 23 కోయ ఆదివాసి కుటుంబాలున్నాయి. ఎవరూ పెద్దగా చదువుకోలేదు, ఒకరిద్దరు ఇంటర్మీడియట్ వరకు వెళ్ళటం తప్ప. అందరికీ ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. అందరికీ ఎంతో కొంత పోడు చేసుకున్న భూమి ఉంది. కానీ, ఎవరికీ రెవెన్యూ పట్టాలు గానీ, అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన వ్యవసాయపట్టాలు గానీ లేవు. 30 ఏళ్లుగా ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని జీవిస్తున్న వారిపై ఫారెస్ట్ అధికారులు తరచుగా దాడులు చేసి వేధిస్తున్నారు. అందులో భాగంగా 2019లో ఒకసారి వీరు పోడు చేసుకున్న 40 హెక్టార్ల భూమినీ, 2025 లో మరొకసారి బెదిరించి మరో నలభై హెక్టార్ల భూమినీ వ్యవసాయ అధికారులు స్వాధీనం చేసుకుని అందులో ప్లాంటేషన్ చేశారు. మిగిలిన భూమిలో మీరు స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకోవచ్చని మాట ఇచ్చి కూడా, తిరిగి ఈ సంవత్సరం అటవీ శాఖపై గల ప్లాంటేషన్ టార్గెట్ ను పూర్తి చేసుకోవడానికి కావచ్చు, ఆదివాసుల నుండి మరో ఎనిమిది ఎకరాల భూమిని తీసుకోజుస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగమే ఈనెల 17వ తేదీన వారిపై జరిగిన భౌతిక దాడి. ఆదివాసులు కష్టపడి పోడు చేసుకుని పాతికేళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న భూమిని స్వాధీన పరుచుకునే ఉద్దేశం అటవీ శాఖకు ఉంటే ఆదివాసులకు లిఖితపూర్వకంగా నోటీసులు ఇవ్వాల్సి వుండింది. కానీ అటవీ శాఖ ఏనాడు అటువంటి సాంప్రదాయాన్ని పాటించలేదు. 17వ తేదీన ఉదయం 11 గంటలకు 30 మంది సిబ్బంది లాటిలు, కత్తులు, నాలుగు జెసిబిలతో ఆదివాసుల భూమి పైకి వచ్చి వారి వ్యవసాయ భూముల్లో ప్లాంటేషన్ చేయడం ప్రారంభించారు. అడ్డుకోబోయిన ఆదివాసి మహిళలను విచక్షణ రహితంగా కొట్టారు. కడుపులో తన్నారు. కత్తులు చూపించి బెదిరించారు. జుట్టు పట్టి, చీరలు పెట్టి లాగి లాకెల్లి, జీపులలో పడేశారు. మహిళల పట్ల అవమానకరంగా వ్యవహరించారు. ఫలితంగా ముగ్గురు మహిళలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. అనేక మందికి గాయాలయ్యాయి అదే రోజు అశ్వాపురం పోలీస్ స్టేషన్ కు బాధితులు వెళ్లి మమ్మల్ని అటవీశాఖ అధికారులు ఇంత దారుణంగా హింసించారని ఫిర్యాదు చేస్తే, పోలీస్ అధికారి ఆ ఫిర్యాదు తీసుకోవటానికీ ,రిసీవ్డ్ కాపీ ఇవ్వటానికీ నిరాకరించాడు. స్థానిక రాజకీయ నాయకులు సైతం వచ్చి ఆదివాసులకు మద్దతుగా పోలీసులను నిలదీసినా బాధితుల ఫిర్యాదుకు రిసీవ్డ్ కాపీ ఇవ్వలేదు. ఆ ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ చేయలేదు. గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను కలిసి వారి బాధలు చెప్పుకుంటే, ఆ అధికారి మాటిమాటికి మీరు చత్తీస్గఢ్ నుండి ఇక్కడికి వలస వచ్చారని, కాబట్టి మీరు మేము చెప్పినట్టు వినకపోతే మీకు ఇక్కడ నివసించటానికే ముప్పు వస్తుందని బెదిరించాడని ఆదివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) వ ప్రకారం భారతదేశంలోని పౌరులు ఎక్కడి నుంచి, ఎక్కడికైనా వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. నివాసం ఏర్పాటు చేసుకున్న చోట వారికి స్థానికులతో పాటు అన్ని హక్కులూ లభించాలి. అయినా ఆదివాసులను మాటిమాటికి ఈ రకంగా ఉన్నతాధికారులు బెదిరించటం, స్థానిక ఆదివాసీలను వారిపై ఉసిగొల్పటం చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం. ఆదివాసులకు గల అభ్యంతరాలను, కష్టాలను నివేదించటానికి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కు గానీ, అటవీ శాఖకు గాని ఇచ్చే ఫిర్యాదులకు వారు కూడా రిసీవ్డ్ కాపీ ఇవ్వటం లేదు. వారి ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులకు, పోలీసులకూ, ప్రతీ అధికారికి ఆదివాసులంటే అలుసు, చులకన భావం. చట్టాలు, రాజ్యాంగపరంగా ఆదివాసులకు ఎన్నో హక్కులు ఉన్నప్పటికీ, వాటిని గౌరవించని గిరిజన అభివృద్ధి సంస్థలు, అటవీ శాఖ, పోలీస్ సిబ్బంది నుండి అవి వారిని రక్షించలేకపోతున్నాయి.





**మా డిమాండ్లు:**

1. ఆదివాసి మహిళలను అవమానించి, భౌతికంగా గాయపరిచి, మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించిన అటవీ శాఖ సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. 2. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు చేసుకుంటున్న ఆదివాసులందరికి ప్రభుత్వం శాశ్వత వ్యవసాయ పట్టాలు అందించాలి. 3. ఆదివాసులు తమపై దాడి జరిగిందని అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వబోతే, తీసుకోవటానికి నిరాకరించిన పోలీస్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ రోజు మా నిజ నిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా ఎస్ తిరుపతయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బదావత్ రాజు, ఖమ్మం జిల్లా కన్వీనర్ ఆదినారాయణ, వి.దిలీప్ , సదానందం లు పాల్గొన్నారు.

\- డా ఎస్ తిరుపతయ్య
మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
9849228212

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## - మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్

**హుజురాబాద్/జమ్మికుంట జులై 26 ప్రజసాక్షి ప్రతినిధి**

జమ్మికుంట పట్టణ పరిధిలోని వివిధ వార్డులలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కలిసి పరామర్శించారు. బాధిత కుటుంబాల నివాసాలకు స్వయంగా వెళ్లిన నాయకులు, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో ఆయా కుటుంబాలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మంచానికి పరిమితమైన మిత్రునికి ఆర్థిక సహాయం

**పెన్ పహాడ్ జూలై 26 నేషనలిస్ట్ వాయిస్:**

రోడ్డు ప్రమాదానికి గురై 20 ఏళ్లుగా మంచానికి పరిమితమైన మిత్రుని కుటుంబానికి అండగా నిలిచారు నాగులపాటి అన్నారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 1996-97 సంవత్సరానికి చెందిన, నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ,పదో తరగతి విద్యార్థి పశ్య నరేందర్ రెడ్డి పదో తరగతి పూర్తికాగానే విజయవాడ వెళ్లి ప్రైవేట్ బస్సు ఆపరేటర్ గా ఉద్యోగంలో చేరాడు ఆ క్రమంలో 2007వ సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నుముక దెబ్బతిని 20 ఏళ్లుగా మంచానికి పరిమితమై ఉన్నాడు... ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళన సందర్భంగా నరేందర్ రెడ్డి దినస్థితిని తెలుసుకున్న 1996 97 బ్యాచ్ విద్యార్థులు స్పందించి స్నేహితునికి సహాయం చేయటం కోసం దాదాపు లక్ష రూపాయలు సమీకరించారు. ఆదివారం విజయవాడలోని నరేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించి, వాళ్ళ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.30ఏండ్ల తరవాత కూడా గుర్తు పెట్టుకొని తనని పరామర్శించడానికి ఇంత దూరం వచ్చిన పదవ తరగతి క్లాస్ మెంట్ మిత్రులకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశాడు...ఈ కార్యక్రమంలో 1996-97 బ్యాచ్ కి చెందిన.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అయితబోయిన రాంబాబు గౌడ్,పెన్ పహాడ్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కోన వెంకన్న, కీత రాంబాబు, నకరికంటి వెంకన్న, భోగరాజు వెంకన్న, పల్లె భాస్కర్, మీసాల సైదులు పాల్గొన్నారు..



# జానపద సంఘం డివిజన్ అధ్యక్షుడిగా సైదులు గౌడ్

**పెన్ పహాడ్ , జూలై 26 నేషనలిస్ట్ వాయిస్:**

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఆదివారం ఘనంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ కమిటీలో సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడిగా పెన్ పహాడ్ మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన పొడిశెట్టి సైదులు గౌడ్ నియమితులయ్యారు. అలాగే పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడిగా సాలం కృష్ణయ్యను, ప్రధాన కార్యదర్శిగా చేవుగాని అంజయ్య గౌడ్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన బాధ్యులు మాట్లాడుతూ... జానపద కళల పరిరక్షణకు, కళాకారుల సంక్షేమానికి శ్రమిస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయానికి నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన రుద్రంగి కాంగ్రెస్ నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎర్రం గంగానర్సయ్య,ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ..శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతలో 50 కోట్లు, 2024లో రెండవ విడతగా 100 కోట్లు మంజూరు చేశారని అన్నారు.ఆ నిధులతోనే ఇప్పటివరకు 45 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని. నిన్ననే మరో 99 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జీవో ఇవ్వడం నిజంగా అభినందనీయమని అన్నారు. వేములవాడను టెంపుల్ సిటీగా చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్,ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ,ధన్యవాదాలు తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి సామాన్యునికి అందుతున్నాయని అన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో, సర్పంచ్ గండి నారాయణ,ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి,ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్,ఎస్సిసెల్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్,మాజీ జడ్పిటిసి గట్ల మీనయ్య,గడ్డం శ్రీనివాస్,తర్రె మనోహర్,,పుట్కపు మహేష్, గుగ్గిళ్ళ వెంకటేష్,మోతె నర్సయ్య,దాసరి గంగరాజం, పల్లి గంగాధర తదితరులు పాల్గొన్నారు........



# చదువునే నమ్ముకుని ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఆరుట్ల గ్రామీణ యువకుడు చిందం అంజన్ కుమార్

## - కష్టానికి దక్కిన ప్రతిఫలం - వరుసగా 5 ఉద్యోగాలతో రికార్డు

## - గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచిన అంజన్ కుమార్

**మంచాల్, 26 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, చదువును నమ్ముకున్న వాడు ఎప్పటికీ మోసపోడు" అనే సామెతను నిజం చేస్తూ రంగారెడ్డి జిల్లా, మంచాల్ మండలం, ఆరుట్ల గ్రామానికి చెందిన చిందం అంజన్ కుమార్ తండ్రి: కృష్ణ, అసాధారణ ప్రతిభ కనబరిచారు. గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన అంజన్ కుమార్, పట్టుదలతోను, అవిరళ కృషితోను వరుసగా 5 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. గత కొంతకాలంగా స్వీయ ప్రతిభను, చదువును మాత్రమే నమ్ముకుని వివిధ కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందుతూ నిరంతర సాధన చేసిన అంజన్ కుమార్ ఈ క్రింది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 1.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ - క్లర్క్, 2.హైకోర్టు ఫీల్డ్ అసిస్టెంట్, 3.రైల్వే ఎన్ టీ పి సి గ్రాడ్యుయేట్ లెవెల్, 4.రైల్వే ఎన్ టీ పి సి అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్, 5.టీ జి ఎస్ ఆర్ టీ సి డిప్యూటీ సూపరింటెండెంట్ గా ఒకేసారి 5 వేర్వేరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఆరుట్ల గ్రామానికి, మంచాల్ మండలానికి ఎనలేని పేరు తెచ్చిపెట్టింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వేలాది మంది గ్రామీణ యువతకు అంజన్ కుమార్ విజయం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ సందర్భంగా అంజన్ కుమార్‌ను, ఆయన తండ్రి కృష్ణను గ్రామస్తులు, స్థానిక నాయకులు, మిత్రులు, కుటుంబ సభ్యులు ఘనంగా అభినందించారు. అంజన్ కుమార్, తన విజయ రహస్యం గురించి మాట్లాడుతూ, పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే తత్వమే నా విజయానికి కారణంఅని . గ్రామీణ విద్యార్థులు ఎవరూ ఆత్మన్యూనతకు లోనవ్వకుండా కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచిన అంజన్ కుమార్ విజయాన్ని అందరూ అభినందిస్తున్నారు.



# సోమారపు ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మాన సభ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు జూలై 26(నేషనలిస్ట్ వాయిస్)**

పెద్దవంగర మండలంలో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన సోమారపు ఐలయ్య ఎన్నో సంవత్సరాల పాటు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి, ఆదివారం ఉద్యోగ విరమణ,చేసినారు. సోమారపు ఐలయ్య పదవీ విరమణ సన్మాన సభ పెదవంగర మండలం లోని ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఐలయ్య ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి సమాజ నిర్మాణంలో అత్యంత గొప్పదని, ఐలయ్య తమ సేవల ద్వారా ఎందరో విద్యార్థుల జీవితాలకు వెలుగునిచ్చారని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రముఖ కవి, గేయ రచయిత జయరాజ్ కూడా పాల్గొని, ఐలయ్య సేవలను ప్రశంసిస్తూవారికి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు, విద్యార్థులు మరియు అభిమానులు పాల్గొని ఐలయ్య కి ఘనంగా సన్మానం చేసి, వారి పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు.




# ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దారపోగువెంకటేష్

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ద్యారపోగు సీమాన్ కూతురు శ్వేత ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 21 వార్డుకు చెందిన ద్యారపోగు సీమాన్ కూతురు శ్వేత ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ కాలనీ పెద్దలు గంధం బుచ్చయ్య, ద్యారపోగు గట్టయ్య, ద్యారపోగు దేవదాస్, గంధం రాబట్, గజ్జల చెన్నయ్య, ద్యారపోగు యేసు, గంధం దానయ్య పాల్గొని ద్యారపోగు శ్వేత ను అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది



# పుట్టినరోజు వేడుకకు హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

## లోకనాథ్ రెడ్డి మనవరాలు ధృతిక పుట్టినరోజు వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మనవరాలు ధృతిక మొదటి పుట్టినరోజు వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై చిన్నారి కి శుభాకాంక్షలు తెలిపి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అనీష్, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎంపీపీ శంకర్ నాయక్ ,సీనియర్ నాయకులు నందిమల్ల రామ్, శ్రీను పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



# "ఫీజుల బకాయిలు బీజేపీ లడాయి" పోస్టర్‌ను విడుదల చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి: రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయకుండా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల విద్యాభవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా వనపర్తి బీజేపీ జిల్లా కార్యాలయంలో "ఫీజుల బకాయిలు బీజేపీ లడాయి" పోస్టర్‌ను జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, యువమోర్చా నాయకులు అరవింద్ కలిసి విడుదల చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు కళాశాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరీక్షలు రాయడంలో, సర్టిఫికెట్లు పొందడంలో, ఉన్నత విద్యను కొనసాగించడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "ఫీజుల బకాయిలు బీజేపీ లడాయి" ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదల కోసం బీజేపీ నిరంతరం విద్యార్థుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల శ్రీశైలం,రామన్న గారి వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, జిల్లా కార్యదర్శి మనీ వర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు,13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గోపీనాథ్, యువ మోర్చా నాయకులు శివ,రాజేష్,రవి,చందు, నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది



# జాతీయ సేవారత్న అవార్డుతో సత్కారం పొందిన వెల్పుల సుమన్

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన సురేవిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ టైకూన్ ప్రొఫెషనల్స్ అధ్యక్షులు వెల్పుల సుమన్‌కు ప్రతిష్ఠాత్మక "జాతీయ సేవారత్న అవార్డు2026" లభించింది. హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ వెస్టర్న్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. సమాజ సేవలో భాగంగా సురేవిత ఫౌండేషన్ ద్వారా ఉచిత ఆరోగ్య పరీక్షలు, రక్తదాన శిబిరాలు, విద్యా సామగ్రి పంపిణీ, యాంటీ నార్కోటిక్స్ అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. ముఖ్యంగా "మిషన్ 100ఖ" కార్యక్రమం ద్వారా లక్ష మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం విశేషంగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా వెల్పుల సుమన్ మాట్లాడుతూ, ఈ అవార్డు తనతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన స్వచ్ఛంద సేవకులు, వైద్యులు, దాతలు, కుటుంబ సభ్యులందరికీ దక్కిన గౌరవమని తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఆయనకు జాతీయ స్థాయిలో ఈ గౌరవం లభించడం పట్ల బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.



# అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ దాడులు 18.5 లీటర్ల మద్యం స్వాధీనం

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

అక్కన్నపేట మండలంలో అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై హుస్నాబాద్ ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కట్కూర్ గ్రామంలోని పాఠశాల సమీపంలో ఉన్న శ్రీనివాస కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బానోత్ ఉమ వద్ద 6 లీటర్ల బీరు, 3.7 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చాపతండాలో నిర్వహించిన తనిఖీల్లో గుగులోతు కొమురయ్య వద్ద 5 లీటర్ల బీరు, 3.6 లీటర్ల మద్యం పట్టుకున్నారు.మొత్తంగా 11 లీటర్ల బీరు, 7.5 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు. ఈ దాడుల్లో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్, హెడ్ కానిస్టేబుల్ కొండల్‌రావు, కానిస్టేబుళ్లు సంపత్, శైలజ పాల్గొన్నారు.




# జామా మసీద్ ఇమామ్‌పై ఆరోపణలు ఖండించిన ముస్లిం సంఘాల నాయకులు

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

జామా మసీద్ ఇమామ్ షేక్ రుహుల్ అమీన్‌పై ఇటీవల చేసిన ఆరోపణలను ముస్లిం సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. షేక్ రుహుల్ అమీన్ గత 20 ఏళ్లుగా జామా మసీద్‌లో ఇమామ్‌గా సేవలందిస్తున్నారని, వారి కుటుంబం స్థానికంగానే నివసిస్తూ ఆధార్, రేషన్, ఓటర్ కార్డులతో పాటు పిల్లలు కూడా ఇక్కడే విద్యాభ్యాసం చేశారని తెలిపారు.గతంలో నమోదైన కేసును 2023లో కోర్టు కొట్టివేసిందని, కేవలం ఎఫ్ఐఆర్ నమోదైన వ్యక్తిని నేరస్థుడిగా చిత్రీకరించడం సరికాదన్నారు. నాయబ్ ఖాజీగా నియామకం తర్వాత అనవసర వివాదాలు సృష్టించడం మానుకోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. జామా మసీద్ ఇమామ్‌పై అవాస్తవ ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ అధ్యక్షుడు భాషుమియా, ప్రధాన కార్యదర్శి ఎం.డి. హసన్, ఉపాధ్యక్షుడు ఫసియోద్దీన్, ఎం.డి. షబ్బీర్, ఎం.డి. అయూబ్, ఎం.డి. సాజిద్, సయ్యద్ ఇంతియాజ్, ఎం.డి. అఫ్జల్ పాషా, ఎం.డి. రహీం, ఎం.డి. ఫయాజ్, ఎం.డి. అష్రఫ్‌తో పాటు కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ వాయిసెస్2కె 26 ఓపెన్ మైక్ కార్యక్రమం విజయవంతం




**ఇబ్రహీంపట్నం, 26 జులై నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్, నోవేషన్ లెర్నింగ్స్ ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఐఐసీ, సంయుక్త ఆధ్వర్యంలో వాయిసస్ అఫ్ తెలంగాణ 2కె 26 ఓపెన్ మైక్ కార్యక్రమం శనివారం, 25 జూలై 2026న కళాశాల ఏ -బ్లాక్ సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విద్యార్థులు కవితలు, ప్రసంగాలు, కథలు ఆలోచనలను ఓపెన్ మైక్ వేదికపై ధైర్యంగా పంచుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్. స్వాతి రుషీత, సీఈఓ, నోవేషన్ లెర్నింగ్స్ మాట్లాడుతూ, యువత తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరచడం ద్వారా సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడగలరు. ఇలాంటి వేదికలు భవిష్యత్తుకు పునాది వేస్తాయి అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శేఖర్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి వేదికలను సద్వినియోగం చేసుకొని తమ వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని సూచించారు. డైరెక్టర్ జి. భగత్, సెక్రటరీ డా. డి. ప్రదీప్ కుమార్ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తామని, కళాశాలలో ఇన్నోవేషన్, ఆంత్రప్రెన్యూర్షిప్ నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డా. కందే శ్రీనివాస్, ఐఐసీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ, తెలంగాణ యువతలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడం, ఆలోచనలకు వేదిక కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రభాకర్, వివిధ విభాగాల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రాణదాతగా నిలిచిన డా. అజిత్ మహమ్మద్‌కు సర్వత్రా ప్రశంసలు

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాల కోసం

### వైద్య బృందం అలుపెరగని పోరాటం

### డా. అజిత్ సేవాభావానికి ప్రజలు, నాయకులు అభినందనలు..



**హనుమకొండ జిల్లా జులై 26, నేషనలిస్ట్ వాయిస్**

నర్సంపేట పట్టణ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమించిన సమయంలో వైద్య వృత్తి పట్ల నిబద్ధత, మానవత్వం చాటుతూ ప్రముఖ సీనియర్ జనరల్ ఫిజీషియన్ డా. అజిత్ మహమ్మద్ తన వైద్య బృందంతో కలిసి అత్యవసర వైద్య సేవలు అందించడం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మాజీ ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. ఆ క్లిష్ట సమయంలో డా. అజిత్ మహమ్మద్, డా. వేణి వైద్య బృందంతో కలిసి వెంటనే అత్యవసర సీపీఆర్ (జూ=) నిర్వహించి ప్రాణాలను కాపాడేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. అనంతరం యశోద ఆసుపత్రి వైద్యులతో నేరుగా మాట్లాడి, రోగి పరిస్థితి, అప్పటి వరకు అందించిన చికిత్స వివరాలను పూర్తిగా తెలియజేసి తదుపరి వైద్యం



నిరాటంకంగా కొనసాగేందుకు సమన్వయం చేశారు.డా. అజిత్ మహమ్మద్ సేవాభావం, సమయస్ఫూర్తి, వైద్య నైపుణ్యం పట్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు ఆయన వద్ద చికిత్స పొందిన అనేక మంది కృతజ్ఞతాభావం వ్యక్తం చేస్తున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రోగి ప్రాణాలను కాపాడేందుకు ఆయన చూపిన అంకితభావం వైద్య వృత్తికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడుతున్నారు. ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రజలు, అభిమానులు, నాయకులు ప్రార్థిస్తున్నారు.

# మలిదశ ఉద్యమకారుడు మాణిక్ బాబు కి నివాళులర్పించిన అచ్చంపేట మలిదశ ఉద్యమకారులు టీజేసి

**నాగర్ కర్నూల్ జులై 26 నేషనలిస్ట్ వాయిస్**

అచ్చంపేట ప్రతి ఉద్యమకారుడు తోచిన సహాయాన్ని అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచిన అచ్చంపేట జేఏసీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నరూ చైర్మన్ కాశన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రతిరోజు మాతో పాటుగా ఉద్యమంలో పాల్గొంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలి అని చెప్పి దృఢ సంకల్పంతోటి ప్రతిరోజు ఉద్యమంలో పాల్గొన్న ఘనత మాణిక్ బాబు గారిది అదేవిధంగా అచ్చంపేట నడిబొడ్డులో అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలని ఎంతో సంకల్పంతోటి పట్టుబట్టి అచ్చంపేట నడిబొడ్డున అమరవీరుల స్థూపం ఉండాలి అమరులను అనునిత్యం నివాళులర్పించడం మన బాధ్యత అని చెప్పి అచ్చంపేట నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటుకు అతని కృషి ఎంతో ఉన్నది అలాంటి మంచి మనసున్న గొప్ప నాయకుడు మాణిక్ బాబు గారు మా మధ్యన లేకపోవడం ఎంతో బాధాకరం అతని మరణం మేము జీర్ణించుకోలేకపోతున్నాము ఆ కుటుంబానికి ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఆ అమరునికి ఈరోజు అచ్చంపేట జేఏసీ తన స్వగామమైన బోధలకు వెళ్లి మాణిక్ బాబు బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో అచ్చంపేట జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్ మరియుఉల్పర శ్రీరామ్ మాజీ సర్పంచ్ ఎల్లి కంటి శ్రీనివాసులు కుంద మల్లికార్జున్ విజయ మోహన్ పాండు జక్కా గోపాల్ నల్లమల్ల యాదయ్య రాష్ట్ర జేఏసీ నాయకులు శ్రీను మి డియా ఇంచార్జ్ మహబూబ్ అలీ



# ప్రమాద బాధిత కుటుంబానికి అండగా కూతాటి విజయభాస్కర్

### రూ.20 వేల విలువైన నిత్యావసరాల పంపిణీ

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ పట్టణం 1వ వార్డులోని కస్తూర్బా కాలనీకి చెందిన ఇటుక బట్టీ కార్మికుడు మంద సదానందం మూడు నెలల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి విజయభాస్కర్ అండగా నిలుస్తున్నారు.ప్రమాదం జరిగిన నాటి నుంచి సదానందం ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆస్పత్రి ఖర్చులతో పాటు కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు. తాజాగా మూడు నెలలకు సరిపడా రూ.20 వేల విలువైన నిత్యావసర సరుకులను కుటుంబానికి అందజేశారు. నిరుపేద కుటుంబానికి పెద్దన్నలా అండగా నిలుస్తూ అవసరమైన ప్రతి సహాయాన్ని అందిస్తున్న కూతాటి విజయభాస్కర్ సేవా భావాన్ని స్థానికులు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు. ఆయన ఔదార్యం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు



# రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలి: బీఎస్పీ డిమాండ్

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం 12 గంటలపాటు కూడా విద్యుత్ ఇవ్వడం లేదని విమర్శించారు.వ్యవసాయ పనులు, ముఖ్యంగా పొలాలు దున్నే సమయంలో విద్యుత్ అత్యవసరమని, అవసరమైతే ఇతర రంగాల్లో కోతలు విధించినా రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి అయినా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సబ్‌స్టేషన్ల లాగ్‌బుక్‌లను పరిశీలిస్తే గత వారం రోజులుగా 12 గంటలకు మించి విద్యుత్ సరఫరా జరగడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించకపోతే సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు, విక్రమ్, మొగిలిపాక శ్రీనివాస్, జేరిపోతుల రవీందర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై హుస్నాబాద్‌లో NSUI, యూత్ కాంగ్రెస్ సంబరాలు

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో చీూఖ×, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. చీూఖ× హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు సనత్ రెడ్డి నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి, చీజుజు పేపర్ లీక్ ఘటనతో మనస్తాపానికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సనత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాలు, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలు ఫలితాన్నిచ్చాయని అన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం చీూఖ×, యూత్ కాంగ్రెస్ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వి.వి. రమణ, NSUI పట్టణ అధ్యక్షుడు కూన విశ్వతేజ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, NSUI పట్టణ ఉపాధ్యక్షుడు రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అప్పాపూర్ ఆశ్రమ గిరిజన హాస్టల్ విద్యార్థులకు దాతల సహకారం

### విద్యార్థులకు అవసరం పడే ప్యూరిఫైడ్ వాటర్

### మరియు సోలార్ తో విద్యుత్తు వసతి

### 15 లక్షల వ్యయంతో హాస్టల్ కు సామాగ్రి వితరణ

**నాగర్ కర్నూల్ జులై 26 నేషనలిస్ట్ వాయిస్**

మారుమూల గ్రామాలలో ఉన్న గిరిజన చెంచు కుటుంబాల పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం దత్తత తీసుకొని మారుమూల గ్రామమైన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ 15 లక్షల వ్యయంతో నిర్మించారు. అదేవిధంగా హాస్టల్లో విద్యార్థులకు అవసరం పడే వస్తువులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి అటవీశాఖ డీఎఫ్ఓ రేవంత్ చంద్ర, ముఖ్యఅతిథిగా పాల్గొని దాతలు ఇచ్చిన వాటిని వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన చెంచు కుటుంబాల పిల్లలపై దృష్టి సారించి పిల్లలందరూ ఆరోగ్యకరంగా ఉండాలని ఉద్దేశంతో ప్యూరిఫైడ్ వాటర్ ఏర్పాటు చేశారని సూచించారు. అదేవిధంగా పిల్లలకి అవసరమైన సామాగ్రి కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పాపూర్ సర్పంచ్ శివమ్మ, అప్పపూర్ సందర్శించిన సందర్భంగా దాతలు అయినా ఏసీఈ కళాశాల హైదరాబాద్ హాస్టల్ విద్యార్థులు సహకారంతో అందజేసినట్లు వారు తెలిపారు. వారికి గ్రామ సర్పంచి శివమ్మ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అప్పయ్యపల్లి గ్రామ సర్పంచ్ విజయ కృష్ణ పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతాలలో ఉన్న పేద పిల్లల కోసం ఆలోచన చేస్తున్న వారు అందరూ సుఖశాంతులతో ఉండాలని వారు భవరాపూర్ జాతర అమ్మవారు వారి కుటుంబాలను చల్లగా చూడాలని కోరారు. అనంతరం దాతలు వారిని కలిసి అప్పపూర్ హాస్టల్ విద్యార్థుల వసతి మరియు ఏసీ ఈ కళాశాల హైదరాబాద్ వారు చెంచుల జీవనస్థితిగతులు తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేస్తామని వారు మీకు అండగా ఉంటామని తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రాణాలు కాపాడిన డాక్టర్ మమత రెడ్డి

### తీవ్ర గుండెపోటుతో కుప్పకూలిన మాజీ ఎమ్మెల్యేకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టిన వైద్యురాలు

**హనుమకొండ,జిల్లా జూలై 26, నేషనలిస్ట్ వాయిస్.**





నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆదివారం ఉదయం తీవ్ర గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించారు. అత్యవసర పరిస్థితిని గుర్తించిన ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మమత రెడ్డి వెంటనే స్పందించి అత్యవసర చికిత్స ప్రారంభించారు.అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ పట్టువదలకుండా సుమారు తొమ్మిది సార్లు సీపీఆర్ (జూ=) నిర్వహించి గుండె స్పందనను తిరిగి తీసుకురావడంలో డాక్టర్ మమత రెడ్డి విజయం సాధించారు. ఆమె సమయస్ఫూర్తి, వైద్య నైపుణ్యంతో మాజీ ఎమ్మెల్యే ప్రాణాలు దక్కినట్లు వైద్య వర్గాలు తెలిపాయి.ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది చికిత్స పొందుతున్నట్లు సమాచారం. డాక్టర్ మమత రెడ్డి చూపిన సేవాభావాన్ని మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే టి. హరీశ్ రావు అభినందించారు. క్లిష్ట సమయంలో ఆమె చూపిన ధైర్యం, అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది కూడా డాక్టర్ మమత రెడ్డిని అభినందిస్తూ ఆమె సేవలను ప్రశంసించారు.

# జైనూర్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు ఫేక్ రషీద్‌కు ఘన సన్మానం

### - ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలు, సూపర్వైజర్లకు

### ఆత్రం సుగుణక్క దిశానిర్దేశం.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 26 జూలై (నేషనలిస్ట్ వాయిస్)**







జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా నియమితులైన ఫేక్ రషీద్కు ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాడీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరై నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మండల అధ్యక్షుడు ముఖిద్ పాల్గొన్నారు.అనంతరం మండలంలోని ముఖ్య కార్యకర్తలు, బీఎల్ఏలు, సూపర్వైజర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిని చేరుకుని అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో చేర్చేలా కృషి చేయాలని, బీఎల్ఏలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీతో పాటు ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవరగా సభ్యులు సుద్దాల శ్రీనివాస్, పెందూర్ ప్రకాష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మాడవి మనోహర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెస్రం అంబాజీ,చిర్లే లక్ష్మణ్,పెందూర్ లచ్చు,కనక గంగారం,షెక్ రహీం,కుంర బుజంగారావు,ఆడ సెడ్మారావు,మడావి కృష్ణ,గేడాం గోపీచంద్,సోయం యాదవురావు,ఆత్రం దత్తు,కోటేశ్వర్, అబ్బు, బీఎల్ఏలు, సూపర్వైజర్లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీ పెట్టిన దివ్య ఫెర్టిలైజర్ యజమాని..!

### - లబోదిబోమంటున్న రైతులు..!




**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ జులై 27.**

బయ్యారం మండలం గంధంపల్లి పంచాయతీ పరిధిలో దివ్య ఫెర్టిలైజర్ యజమాని ధారావత్ శేఖర్ ఐపి పెట్టినట్లు సమాచారం.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఐపీ పెట్టిన నిర్వాకుడు మండలంలోని కోయగూడెం పంచాయతీలోని చుంచుబందం తండాకు చెందిన నివాసి.ఇతను మండలంలో రైతుల నుండి కొన్ని సంవత్సరాలుగా మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి వ్యాపారం నిర్వహిస్తుండేవాడని సమాచారం.వ్యాపారం కోసం సుమారుగా 54 మంది వద్ద సుమారు 2 కోట్ల 69 లక్షల రూపాయలు అప్పులు చేశాడు.వ్యాపారంలో నష్టాలు వచ్చాయని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి దగ్గర ఐపి పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.దీంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు ఆదుకునే వారి కోసం దీనంగా చూస్తున్నారు.ఈ నేపథ్యంలో అన్నదాతలు ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**పెన్ పహాడ్ జూలై 26 నేషనలిస్ట్ వాయిస్**

పెన్ పహాడ్ మండల కేంద్రం లో సత్య గార్డెన్ లో బాల జగన్ స్వరూప కుమారుడు కూతురు సాయి వికస్. అఖిల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించి వారిని వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మరియు పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం మండలం ప్రధాన కార్యదర్శి మరియు పి ఎ సి ఎస్ చేర్మెన్ వెన్న సీతారాం రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ జులకంటి వెంకట్ రెడ్డి . చిదేళ్ళ గ్రామ శాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్ రాజ్, కొండమీది వెంకన్న, కీర్తి ఎలమంచయ్య గౌడ్ , గోపిరెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# లింగాపూర్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు జాదవ్ రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

## - ఎస్ఐఆర్ ప్రక్రియలో సమన్వయంతో పనిచేయాలని బీఎల్ఏలు, సూపర్వైజర్లకు సూచన

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 26 జిల్లా( నేషనలిస్ట్ వాయిస్ )**





లింగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన జాదవ్ రమేష్‌ను ఆదివారం జరిగిన కార్య క్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శాలువాతో సన్మా నించి శు భాకాంక్షలు తెలిపి అభినందించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేయాలని తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, సూపర్వైజర్లతో నిర్వ హించిన సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని సూచించారు.బీఎల్ఏలు, సూపర్వైజర్లు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అలాగే నూతన మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డీసీసీ జనరల్ సెక్రటరీ జాదవ్ లోకేందర్,నాయకులు బాది రావు, బలిరామ్, సుభాష్, శంకర్, చంద్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి సాహు మహారాజ్ ఆశయాల సాధనకు బీఎస్పీ కట్టుబడి ఉంది

## - జిల్లా అధ్యక్షుడు జలగం ప్రవీణ్ చత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు.. పలువురు యువకుల బీఎస్పీలో చేరిక

**జనగామ, జూలై 26 (నేషనలిస్ట్ వాయిస్ ):**

రిజర్వేషన్ల పితామహుడు, మహోన్నత సామాజిక సంస్కర్త చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను ఆచరణలోకి తీసుకువచ్చి బహుజన సమాజ సాధికారత కోసం బహుజన సమాజ్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు జలగం ప్రవీణ్ పేర్కొన్నారు.చత్రపతి సాహు మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని నైపుణ్యాభివృద్ధి కార్యాలయంలో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జలగం ప్రవీణ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, రిజర్వేషన్లు, విద్యా విస్తరణ కోసం చత్రపతి సాహు మహారాజ్ చేసిన కృషి దేశానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన చూపిన బాటలోనే బహుజనుల అభ్యున్నతికి బీఎస్పీ పని చేస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన హరీష్, ప్రణయ్, శివకుమార్, భార్గవ్‌లు బీఎస్పీలో చేరారు. పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్ నాయకత్వంపై విశ్వాసంతో, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కొత్తగా పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం, బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, జిల్లా కార్యదర్శి చిలుమల అర్జున్, ఈసీ సభ్యుడు జేరిపోతుల మల్లయ్య, జిల్లా కోశాధికారి తాండ్ర అఖిల్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కుమారస్వామి, మహిళా నాయకురాలు తాండ లావణ్య, సీనియర్ నాయకులు అభిషేక్, శ్యామల స్వామి ముదిరాజ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజమండ్రిలో 'శుభం కి పాఠశాల' ఆర్థిక అక్షరాస్యత శిబిరంతో ఈ ఎస్ జి నిబద్ధతను బలోపేతం చేస్తున్న శుభం హౌసింగ్ ఫైనాన్స్

**ఇబ్రహీంపట్నం, 26 జూలై నేషనలిస్ట్ వాయిస్**

పర్యావరణ, సామాజిక పరిపాలన (ఈ ఎస్ జి ) సూత్రాలు ఆర్థిక సమ్మిళితం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, శుభం హౌసింగ్ ఫైనాన్స్ తన ప్రధాన సి ఎస్ ఆర్ కార్యక్రమమైన "శుభం కి పాఠశాల" కింద ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో ఈరోజు ఒక ఆర్థిక అక్షరాస్యత శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం మహిళలకు స్థానిక వర్గాలకు అవసరమైన ఆర్థిక పరిజ్ఞానాన్ని అందించి, సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకుని, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించుకునేలా సాధికారత కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌లో బడ్జెట్, బాధ్యతాయుతమైన రుణాలు, క్రమబద్ధమైన పొదుపు, డిజిటల్ బ్యాంకింగ్, క్రెడిట్ అవగాహన గృహ యాజమాన్య ప్రణాళిక వంటి వ్యక్తిగత ఆర్థిక విషయాలలోని ఆచరణాత్మక అంశాలపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమం సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహించడం ఆర్థిక స్పృహ కలిగిన వర్గాలను సృష్టించడం అనే శుభం హౌసింగ్ ఫైనాన్స్ యొక్క లక్ష్యానికి అనుగుణంగా ఉంది. పాల్గొన్నవారికి ఈ క్రింది వాటి కోసం ఆచరణాత్మక సాధనాలను పరిచయం చేశారు: గృహ బడ్జెట్ మరియు డబ్బు నిర్వహణ లక్ష్య-ఆధారిత పొదుపు మరియు ఆర్థిక ప్రణాళికసురక్షిత డిజిటల్ బ్యాంకింగ్ మరియు మోసాలపై అవగాహన రుణ క్రమశిక్షణ మరియు బాధ్యతాయుతమైన రుణం తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత గృహ రుణాలపై అవగాహన మరియు ఆర్థిక సంసిద్ధతఈ సదస్సులో చర్చలు, నిజ జీవిత ఉదాహరణలు మరియు ఇంటరాక్టివ్ ప్రశ్నోత్తరాల సెషన్‌ల ద్వారా చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు, తద్వారా ఆర్థిక భావనలను సరళంగా మరియు సులభంగా అర్థమయ్యేలా చేశారు. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, శుభం హౌసింగ్ ఫైనాన్స్ ప్రతినిధి ఇలా అన్నారు: "శుభం హౌసింగ్ ఫైనాన్స్‌లో, ఆర్థిక అక్షరాస్యతే ఆర్థిక



సాధికారతకు పునాది అని మేము నమ్ముతాము. 'శుభం కి పాఠశాల' ద్వారా, మేము సమాజాలలో, ముఖ్యంగా మహిళలలో ఆర్థిక అవగాహనను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాము. తద్వారా వారు సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకుని, సొంత ఇల్లుతో సహా తమ ఆకాంక్షలను సాధించడానికి ఆత్మవిశ్వాసంతో కృషి చేసేలా వారికి వీలు కల్పిస్తాము." శుభం కి పాఠశాల అనేది కంపెనీ యొక్క ఈ ఎస్ జి మరియు సి ఎస్ ఆర్ ఫ్రేమ్‌వర్క్‌లో ఒక కీలకమైన స్తంభం. ఇది విద్య, అవగాహన సమ్మిళిత ఆర్థిక సాధికారత ద్వారా భారతదేశం అంతటా ఆర్థికంగా పటిష్టమైన సమాజాలను నిర్మించాలనే దాని నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం యొక్క పరిధిని విస్తరించడంలో రాజమండ్రి కార్యక్రమం మరో ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న వైట్ బైరైటీస్ లారీ పట్టివేత

## - కేసు నమోదు చేసిన ఎఫ్ఆర్ఓ రవికిరణ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ జులై 27**

మండలంలోని బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గంధంపల్లి గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి అక్రమంగా వైట్ వెరైటీస్ ఖనిజాన్ని తరలిస్తున్న లారీని ఫారెస్ట్ అధికారులు పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ రవి కిరణ్ ఆదివారం తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం గార్ల బయ్యారం మండల సరిహద్దులోని నగరం బీట్ సరిహద్దు గ్రామాల వారికి రాత్రి సమయంలో అక్రమంగా ఖనిజాన్ని సేకరిస్తున్న సమాచారం మేరకు ఎటువంటి అనుమతులు లేకుండా వెరైటీస్ ఖనిజాన్ని తరలిస్తున్న లారీని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఫారెస్ట్ అధికారులు,కొత్తపేట డిఆర్ఓ రమాదేవి నగరం ఎఫ్ బిఓ శంకర్, రామదాస్,బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేపు సీఎం రేవంత్ రెడ్డి తో ముఖాముఖి లో పాల్గొననున్న ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 26 జూలై (నేషనలిస్ట్ వాయిస్ )**

గత నెలలో విదేశీ విద్య అధ్యయానికి ఫిన్లాండ్ దేశం లో తిరిగి వచ్చిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం( ఎం సి హెచ్ ఆర్ డి ) హైదరాబాద్ నందు మంగళవారం 28న తెలంగాణ విద్యాశాఖ సమావేశాన్ని నిర్వహించనున్నది.ఫిన్లాండ్ లో అధ్యయనం చేసిన అక్కడి విద్యా విధానం పై చర్చించనున్నారు. జన్నారం మండలం నుండి కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్, అక్కపెల్లిగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్ పాల్గొననున్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరిన మండలాల్లో జన్నారం మండల్ రెండవ స్థానంలో ఉందంటే ఈ రెండు పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల్లో నుండి విద్యార్థులు ఎక్కువ చేరడం ఒక కారణం. ఈ సందర్భంగా వీరిని మండల విద్యాధికారి బానవత్ రాజేందర్ కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న , జన్నారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ పాఠశాలల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.





# కీవశేవ శ్రీ సంత్ కుమ్ర దేవ్ రావు మహారాజ్ మాడిస్ పూజలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 26 జూలై( నేషనలిస్ట్ వాయిస్ )**

సిర్పూర్(యు) మండలం జీర్లఘాట్ గ్రామంలో నిర్వహించిన కీవశేవ శ్రీ సంత్ కుమ్ర దేవ్ రావు మహారాజ్ మాడిస్ పూజ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, ఆదివాసీ సమాజాన్ని ఆధ్యాత్మిక చైతన్యంతో ముందుకు నడిపించిన మహనీయుడు శ్రీ సంత్ కుమ్ర దేవ్ రావు మహారాజ్ అని కొనియాడారు. ఆయన బోధనలు ఆదివాసీ సమాజంలో ఐక్యత, నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందించాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆత్రం శంకర్,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# క్రేన్ల అభద్రతా పార్కింగ్ వల్ల ఒకరు మృతి

## - ఆగి ఉన్నా క్రేన్ ను ఢీకొన్న బైక్

## - రోడ్డుపై క్రేన్ పార్కింగ్ వలనే ఈ ఘటన

**నాగర్ కర్నూల్, జులై 26 నేషనలిస్ట్ వాయిస్**

జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారిపై నో పార్కింగ్ స్థలంలో వాహనం పార్కింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వంగూర్ మండలం కోనేటిపురం గ్రామానికి చెందిన శ్రీరామదాసు సాయి కుమార్(27) వృత్తి రీత్యా గోల్డ్ స్మిత్ వ్యాపారం చేస్తూ కుటుంబంతో కల్వకుర్తి పట్టణంలో స్థిరపడ్డాడు. శనివారం సాయంత్రం వ్యాపార నిమిత్తమై టిజి 31ఏ 1918 గల తన బుల్లెట్ బైక్ పై వంగూర్ మండలం వెళ్ళాడు. అర్ధరాత్రి 12 దాటాక తిరుగు ప్రయాణంలో కల్వకుర్తి పట్టణానికి చేరే క్రమంలో జడ్చర్ల – కోదాడ జాతీయ రహదారి అనుసరించి ఉన్న కన్యకాపరమేశ్వరి దేవాలయ కమాన్ ప్రక్కన నో పార్కింగ్ లో టిజి 31 9105 గల క్రేన్ ఆగి ఉంది. మద్య రాత్రి అవ్వడంతో సరిగ్గా కనపడక క్రేన్ వెనుక భాగాన్ని తన బైక్ తో ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయమై సాయి కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ భారం మోసే కొడుకు మృతి చెందడంతో తల్లి జయమ్మ కన్నీటి రోదనలు ఆసుపత్రి మిన్నంటాయి. నిభందనలకు విరుద్ధంగా క్రేన్ అక్కడ నిలపడమే తన కొడుకు మృతికి ప్రధాన కారణమని పోలీస్ స్టేషన్ ఫిర్యాదులో పేర్కొంది. ఒక వ్యక్తి మృతికి కారణమైన క్రేన్ యజమానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారులపై పగలు,రాత్రిల్లు వాహనాలు నిలిపితే కటిన చర్యలు తీసుకోవాలని సంభందిత శాఖ ను మృతుడు బందువులు, స్నేహితులు కోరుతున్నారు. క్రేన్ యజమానిపై కేసు నమోదు చేశామని, వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించామని కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి అన్నారు. తోటి గోల్డ్ స్మిత్ మృతి చెందడంతో పట్టణంలోని బంగారపు దుఖానాలు ఆదివారం మూసివేశారు.

# లింగాల మహిళా సమైక్యలో అకౌంటెంట్ పోస్ట్ కాళీ

## సంఘాలలో ఉన్న మహిళా అభ్యర్థులై ఉండాలి

**నాగర్ కర్నూల్, జులై 26 నేషనలిస్ట్ వాయిస్**

లింగాల మండలం మహిళా సమైక్య లో అకౌంటెంట్ పోస్టు ఖాళీగా ఉంది అందుకుగాను లింగాల మండలానికి సంబంధించిన అభ్యర్థులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకొనగలరని మండల మహిళా సమైక్య ఏపిఎం విజయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు డిగ్రీ బీకాం పూర్తి చేసి ఉండాలి మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి లింగాల మండలానికి సంబంధించిన కోడలై ఉండాలి పనిచేయడానికి ఆసక్తి కలిగి ఉండాలి మహిళా సంఘం సభ్యురాలు అయి ఉండాలి ఈ అర్హత గల వాళ్లు ఎవరైనా ఉంటే మండల సమైక్యలో దరఖాస్తు చేసుకోగలరని తెలియజేయునది

# పాలమూరులో ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి ఉత్సవాల ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్

**మహబూబ్‌నగర్ (నేషనలిస్ట్ వాయిస్ జిల్లా రిపోర్టర్ )జూలై 26**



మహబూబ్ నగర్ (పాలమూరు) జిల్లా కేంద్రం లోని బండ్లగేరి రుక్మిణీ పాండు రంగ స్వామి దేవాలయంలో నిర్వ హించిన ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి ఉత్స వాల సందర్భంగా జరిగిన భక్తి ప్రపత్తుల ఊరేగింపు కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా భండారి శాంతికుమార్ రుక్మిణీ పాండురంగ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజ లందరికీ సుఖశాంతులు, ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని స్వామి వారిని ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆషాఢ ఏకాదశి సనాతన సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భక్తి, సేవ, సంస్కృతి పరిరక్షణతోనే సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం మరింత బలోపేతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంబి రాజు, స్థానిక కార్పొరేటర్ కమర్తి ఈశ్వరయ్య, ప్రవీణ్ చింటూ యాదవ్, బుట్ట ఆనంద్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చెట్టుకుఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**చేగుంట జూలై 26( నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్)**



చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేగుంట మండలం పొలం పల్లి గ్రామంలో చోటుచేసుకుంది, పొలం పల్లి గ్రామానికి చెందిన మార బోయిన రమేష్, పెద్ద కుమారుడు శ్రీకాంత్ యాదవ్, వయస్సు (17) యువ కుడు తన తండ్రి మందలించడంతో, మనస్థాపానికి గురై, వల్లూరు శివారులోని గల తన వ్యవసాయ బోరు వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, హుటా హుటిన నార్సింగి లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారిం చదంతో, విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించారు. దీంతో యువకుడు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,



# గుండె పోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.

## దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు

**వాజేడు (నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్) జూలై 26**



వాజేడు. ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు (ప్రసాద్ బాబు)ఆదివారం మధ్యాహ్న సమయంలో గుండె పోటుతో కన్ను మూశారు. బంధు వులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇచ్చిన సమాచారం మేరకు రాజమండ్రి బంధువులు వివాహ వేడుకల నిమిత్తం హాజరు కావాలని వెళ్లగా ఆదివారం అస్వ స్థతకి గురయ్యారని, అనంతరం హుటా హుటిన ఆసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రానికి తన స్వగ్రా మమైన వాజేడుకీ తన భౌతిక కాయాన్ని తీసుకవస్తారని అన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వాజేడు మండలం కాంగ్రెస్ పార్టీ ఒక మంచి సీనియర్ నాయకుడు నీ కోల్పోయిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని వాఖ్యానించారు. అనంతరం మాట్లాడుతూ ఆయన పార్టీ కి ప్రజలకి చేసిన విశిష్టసేవలు గుర్తు చేసుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. ఏది ఏమైనప్పటికీ ఆయన మరణంతో వాజేడు మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం

**కొమురవెల్లి, సిద్దిపేట, జూలై 26 (నేషనలిస్ట్ వాయిస్):**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ స్టేషన్‌ను ప్రత్యేక శిల్పకళా శైలిలో నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి భక్తుల దశాబ్దాల కల నేడు సాకారమైందన్నారు. 2024లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, స్వామివారి ఆశీస్సులతో పనులు పూర్తై లక్షలాది మంది భక్తులకు అంకితం చేయడం ఆనందంగా ఉందన్నారు.రైల్వే స్టేషన్ ప్రారంభంతో సికింద్రాబాద్--సిద్దిపేట డెము రైళ్లు ఇకపై కొమురవెల్లి స్టేషన్‌లో నిలుస్తాయని తెలిపారు. కేవలం రూ.25 చార్జీతో భక్తులు, విద్యార్థులు, ఉద్యోగులు సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను మరింత విస్తరించే ప్రణాళికలు కూడా ఉన్నాయని వెల్లడించారు.తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, ఈ ఏడాది చివరి నాటికి సిరిసిల్లకు రైల్వే అనుసంధానం, 2028 నాటికి వేములవాడలో రైల్వే స్టేషన్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు తెలంగాణలో 340 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాలు, 576 కిలోమీటర్ల డబ్లింగ్ పనులు, 2,034 కిలోమీటర్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. చర్లపల్లి టెర్మినల్ నిర్మాణం పూర్తికాగా, రూ.47,984 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నాయని వివరించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయడం, కాజీపేట రైల్వే తయారీ యూనిట్, అలాగే రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రతిపాదించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నై, హైదరాబాద్--పుణే మార్గాలకు తెలంగాణకు అనుమతి లభించిందన్నారు. గంటకు 350 కిలోమీటర్ల వేగంతో రైళ్లు నడిచేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 400 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రైలు (===) ప్రాజెక్టు సర్వేకు కూడా ఆమోదం లభించిందని వెల్లడించారు.కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మాణానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, భారతీయ రైల్వే, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలకు మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఇతర ప్రజాప్రతినిధులు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, ఉన్నతాధికారులు, సర్పంచులు, వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మనోహరాబాద్--సిద్దిపేట నూతన రైల్వే మార్గంలోని కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తుల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్మించిన ఈ రైల్వే స్టేషన్ ప్రారంభం ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపునివ్వనుంది. ఈ చారిత్రక కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బ ం డ ి సంజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణం సందడిగా మారగా, పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీ పింగ్లీ శ్రీపాల్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.







**తెలంగాణ రవాణా చరిత్రలో మరో మైలురాయి**

**కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**ప్రత్యేక రైలుకు పచ్చజెండా ఊపిన ప్రముఖులు**

**భక్తులకు, ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ**

**రైల్వే అనుసంధానంతో కొమురవెల్లి ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది**

**భక్తుల దశాబ్దాల కల సాకారం**

### భక్తులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణం

కొమురవెల్లి మల్లన్న ఆలయం తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రాల్లో ఒకటి. ప్రతి ఏడాది జరిగే జాతరలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇప్పటి వరకు రోడ్డు మార్గమే ప్రధాన రవాణా సౌకర్యంగా ఉండగా, ఇకపై రైలు మార్గం అందుబాటులోకి రావడంతో భక్తుల ప్రయాణం మరింత సులభతరం కానుంది. ప్రత్యేకించి హైదరాబాద్, మెదక్, సిద్దిపేట, గజ్వేల్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తక్కువ సమయంలో, సౌకర్యవంతంగా కొమురవెల్లి చేరుకునే అవకాశం లభించనుంది. దీంతో ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

ప్రాంత అభివృద్ధికి రైల్వే స్టేషన్ కీలకం ఈ రైల్వే స్టేషన్ ప్రారంభంతో కేవలం భక్తుల ప్రయాణ సౌకర్యమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త ఊపు రానుంది. హోటళ్లు, లాడ్జీలు, చిన్న వ్యాపారులు, ఆటో, క్యాబ్ సేవలు, పర్యాటక రంగానికి ఇది పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలుఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కొమురవెల్లి వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రానికి రైల్వే అనుసంధానం కల్పించడం ద్వారా భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ రైల్వే మార్గం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని, భవిష్యత్తులో ఈ మార్గంలో మరిన్ని రైళ్లను నడిపే అంశాన్ని కూడా పరిశీలిస్తామని వెల్లడించారు.







### కేంద్ర మంత్రుల హర్షం

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలకు రైల్వే అనుసంధానం పెంచడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం తెలంగాణ ప్రజలకు సంతోషకరమైన సందర్భంగా అభివర్ణించారు. ఈ స్టేషన్ ద్వారా భక్తులతో పాటు స్థానిక ప్రజలకు కూడా రవాణా పరంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

### ప్రజల్లో హర్షాతిరేకం

కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రైళ్లు ఈ మార్గంలో నడిపి ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి రైల్వే అనుసంధానం కల్పించడం ద్వారా భక్తుల ప్రయాణం మరింత సౌకర్యవంతం కావడంతో పాటు సిద్దిపేట జిల్లాకు ఆర్థిక, సామాజిక, పర్యాటక రంగాల్లో కొత్త అవకాశాలకు నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# తూప్రాన్ డివిజన్ బ్రాహ్మణ సంఘానికి నూతన సారథి

## అధ్యక్షుడిగా సలాక ఆత్రేయ శర్మ ఏకగ్రీవ ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా కాసుల సాత్విక్ శర్మ -- కోశాధికారిగా తీర్థాల రామకృష్ణ శర్మ

### బ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నూతన అధ్యక్షుడి హామీ

తూప్రాన్, జూలై 26 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):






తూప్రాన్ డివిజన్ బ్రాహ్మణ సంఘానికి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం అధ్యక్షుడిగా సలాక ఆత్రేయ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సలాక రాజేశ్వర శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం మరింత బలోపేతం కావడానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా కాసుల సాత్విక్ శర్మ, కోశాధికారిగా తీర్థాల రామకృష్ణ శర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, ఏకాభిప్రాయంతో ముగియడం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సలాక ఆత్రేయ శర్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి సభ్యునికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా బాధ్యతాయుతంగా పనిచేస్తానని, బ్రాహ్మణుల సంక్షేమం, ఐక్యత, యువత భాగస్వామ్యం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల బ్రాహ్మణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. విద్యార్థులకు విద్యా సహాయం, పేద బ్రాహ్మణ కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు, వేద సంస్కృతి పరిరక్షణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యుడు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా సంఘం మార్గదర్శకత్వంలో డివిజన్ బ్రాహ్మణ సంఘాన్ని ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సంఘ సభ్యులు, వివిధ గ్రామాల బ్రాహ్మణ పెద్దలు, యువకులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గిన్నిస్ రికార్డు హోల్డర్

# మన్నే రిత్విక్ ముదిరాజ్‌కు ఘన సన్మానం

### సినీ నటుడు సుమన్ తల్వార్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం - ప్రముఖుల ప్రశంసలు

హైదరాబాద్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) జులై 36

హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సన్మాన కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచిన మన్నే రిత్విక్ ముదిరాజ్‌కు ప్రముఖ సినీ నటుడు సుమన్ తల్వార్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు ప్రధాని శ్రీనివాస్ గౌడ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ చైర్మన్ టీవీ అశోక్, తెలంగాణ సినీ ఫైట్ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ పాల్గొని రిత్విక్ సాధించిన విశిష్ట విజయాన్ని అభినందించారు. అనంతరం ఆయనకు శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం సాధారణ విషయం కాదని, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం ద్వారా మన్నే రిత్విక్ ముదిరాజ్ తెలంగాణతో పాటు దేశానికే గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు. ఇలాంటి యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని, వారి విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. గ్రాండ్ మాస్టర్ పోచయ్యతో పాటు పలువురు కరాటే మాస్టర్లు, క్రీడా ప్రముఖులు, సినీ రంగ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని రిత్విక్‌ను అభినందించారు. క్రీడా రంగంలో ఆయన మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించి భారతదేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గిన్నిస్ రికార్డు సాధించిన అనంతరం వరుసగా అందుకుంటున్న గౌరవాలు రిత్విక్ ప్రతిభకు నిదర్శనమని, యువత క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చనే సందేశాన్ని ఆయన విజయగాథ అందిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సన్మాన కార్యక్రమం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించబడగా, క్రీడా, సినీ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు పెద్ద



# నాసా జాతీయ స్థాయి పోటీల్లో

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల సత్తా

## "ఆకాశ నివాస" ప్రాజెక్ట్‌కు జాతీయ స్థాయి విజయం

తూప్రాన్, జూలై 26 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):



శ్రీ చైతన్య టెక్నో స్కూల్, తూప్రాన్ బ్రాంచ్-1 విద్యార్థులు నాసా జాతీయ స్థాయి పోటీల్లో తమ వినూత్నమైన "ఆకాశ నివాస" ప్రాజెక్ట్‌తో విజేతలుగా నిలిచి పాఠశాలకు జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు తీసుకొచ్చారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలకు ఈ విజయం నిదర్శనంగా నిలిచిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఏజీఎం కె. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేత విద్యార్థులను అభినందించారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు మరింత ప్రతిభ కనబర్చి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక సభ్యులు కామేష్ విద్యార్థులను అభినందిస్తూ, శాస్త్రీయ ఆలోచనతో వినూత్న ఆవిష్కరణలకు ముందుకు సాగాలని సూచించారు.

కార్యక్రమంలో కొంపల్లి జోన్ కో-ఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారావు, డీన్ కొత్త అశోక్ రెడ్డి, ఐ-కాన్ ఇన్‌చార్జ్ రాజేష్ రెడ్డి, నాసా ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బందిని యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. "ఆకాశ నివాస" ప్రాజెక్ట్ విజయం శ్రీ చైతన్య టెక్నో స్కూల్, తూప్రాన్ బ్రాంచ్-1కు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

## బ్రాహ్మణ సంఘము ఎన్నికల్లలో స్థానిక పురోహితులైన పోరండ్ల రాఘవేంద్ర శర్మ ఏకగ్రీవంగా ఎన్నిక

చేగుంట జులై 2026(నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ )

మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఆదివారం తూప్రాన్ చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎన్నికలు నిర్వహించగా తూప్రాన్ డివిజన్ కార్యవర్గ సభ్యునిగా చేగుంట మండల కేంద్రానికి చెందిన స్థానిక పురోహితులు శ్రీ చేగుంట మహంకాళి అర్చకులు పోరండ్ల రాఘవేంద్ర శర్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారులి ఈ సందర్భంగా పలువురు అభినందించారు పోరండ్ల రాఘవేంద్ర శర్మ మాట్లాడుతూ సంఘం కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు అనంతరం బ్రాహ్మణ బంధువులు ఆయన సన్మానించారు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తూప్రాన్ డివిజన్ బ్రాహ్మణ సంఘానికి కృతజ్ఞతలు తెల్పారు



## చౌడపూర్ మండల కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్ఐ ఆర్ ను 100% పూర్తి చేయండి :

### పి ఎ సి ఎస్ వైస్ చేర్మెన్ ఎల్వటి ఆశోక్ కుమార్ :

చౌడపూర్ (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి )26

గౌరవ పరిగి ఎమ్మెల్యే ఎస్ ఐ ఆర్ ట్రేనింగ్ కమిటీ చేర్మెన్ రాంమోహన్ రెడ్డి ఆదేశానుసరం చౌడాపూర్ మండలం విఠలాపూర్ గ్రామంలో బూత్ నెంబర్ 179 లో ఎస్ ఐ ఆర్ ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ బి ఎల్ ఏ లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు ఎనుమరేషన్ ఫామ్ లు ఇంకా బి ఎల్ ఓ లకి అందజేయని వారు ఇవ్వాలని వివరించారు ఆశోక్ కుమార్ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఎనుమరేషన్ ఫామ్ ఇంకా మీరు బి ఎల్ ఓ లకు ఇవ్వకపోతే మీరు మి ఓటు ని కోల్పోతారు అని అన్నారు మి ఓటును మీరు కోల్పోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందించే పథకాలను. సబ్సిడీలను మీరు పొందలేరు అని అన్నారు అన్ని పార్టీల బి ఎల్ ఎ లు మి మి బూతులకు ప్రభుత్వం నియమించబడ్డ బ్లో లకు సహకరించి ఎస్ ఐ ఆర్ ని 100% పూర్తి చేయాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ సలీం గ్రామ సర్పంచ్ పందుగ చిన్నయ్య కార్యదర్శి గోపాల్ నాయక్ కరీం రహీం నర్సింలు కటారి బాలు బిఎల్ఓ. బిఎల్ఏలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

పరిగి (నేషనలిస్ట్ వాయిస్, ప్రతినిధి) జూలై 26

శ్రీ సత్య సాయి సేవ సమితి పరిగి ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేది నుండి రెండవ బ్యాచ్ ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పరిగిలోని శ్రీనివాస్ కాలనీలోని ప్రశాంతి మందిరంలో ప్రారంభించబడుతుందని కన్వీనర్ కే . అనంతరావు తెలిపారు. నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9866909639, 9100 325608 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

# అంగరంగం వైభవంగా తీజ్ వేడుకలు

నేలకొండపల్లి/ నేషనలిస్ట్ వాయిస్

మండలం లోని మంగాపురంతండా లో ఆదివారం తీజ్ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. డీజే ఆటా, పాటలతో గిరిజన సాంప్రాదాయ వస్త్రాలతో నృత్యాలు చేశారు. మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. ముగింపు సందర్భంగా దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. పంచాయతీ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి-ధీరావత్ రాధాకృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించి, మొక్కులు చెల్లించగానే..అదేసమయంలో వర్షం పడటంతో గిరిజనుల సంబురాలుఅంబరాన్నింటాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గోబ్రియా 'నాయక్, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సీతా నాయక్, గిరి నాయక్, గిల నాయక్, కోటేశ్వరరావు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656